జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 18 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి


Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## తయారీ రంగంపై దృష్టి పెట్టాలి

- కేంద్రానికి రాహుల్ కీలక సూచన
- దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ
- టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారు
- ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉంది
- తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటింది

# పవన్, లోకేష్ పనితీరు అద్భుతం






- నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు నేర్చుకోవాలి
- ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి
- సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం
- పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు
- జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్ పనితీరు బాగుందని సీఎం చంద్రబాబు కితాబిచ్చారు. రెండు రోజుల పాటు అమరావతి సచివాలయంలో నిర్వహించనున్న 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాలను ముందుకు తేవటానికే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే ఇస్తున్నాం.? తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో రూ.14 వేలు ఇచ్చాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చాం. పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండి గౌరవించాలి... వేగంగా అనుమతులు ఇవ్వాలి. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్ద ఎత్తున గహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు - మిగతా3లో




## 16 మంది మావోల అరెస్ట్

- మావోయిస్టు పార్టీ కీలక లేఖ
- ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్
- అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ
- అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ

## వాయు కాలుష్యం ఆరోగ్యంపై ప్రభావం

- వాయు కాలుష్యం పీఎం 2.5
- లంగ్ కేన్సర్, అకాల మరణాల ముప్పు
- ముసురుకుంటున్న కాలుష్య మేఘాల కారణంగా అనే రోడ్డు ప్రమాదాలు, ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా నమోదు



## యువగళం పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నాం

- హోంమంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేశ్
- కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను యజ్ఞంలా పూర్తి చేశారని అనితకు ప్రశంస
- పోస్టుల భర్తీని అడ్డుకునే కుట్రలను అనిత సమర్థంగా ఎదుర్కొన్నారని కితాబు
- హోంమంత్రితో పాటు అధికార యంత్రాంగానికి లోకేశ్ ధన్యవాదాలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. తాను యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను హోంమంత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను ఒక యజ్ఞంలా పూర్తి చేశారంటూ మంత్రి అనితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "యువగళం పాదయాత్రలో కానిస్టేబుళ్ల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చాను. కానిస్టేబుల్ పోస్టుల భర్తీని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నా హామీని నెరవేర్చేందుకు కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియను ఒక యజ్ఞంలా చేపట్టి పూర్తి చేసిన గౌరవ హోం మంత్రి వంగలపూడి అనిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పోస్టుల భర్తీని అడ్డుకునేందుకు వేసిన కుట్రపూరిత కేసులను - మిగతా3లో

## ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు..



- బంగ్లా హైకమిషనర్‌కు భారత్ సమన్లు..
- భారత దౌత్య కార్యాలయానికి ఇటీవల బెదిరింపులు
- 'సెవెన్ సిస్టర్స్'ను ఒంటరి చేస్తామని బంగ్లా నాయకుడి వ్యాఖ్యలు
- ఢిల్లీలోని హైకమిషనర్ రిజాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసిన భారత్

## గ్రామాల్లో 4 వేల కిమీ మేర రోడ్లు వేశాం

**5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**అమరావతి**

కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో 4 వేల కిమీ మేర రోడ్లు వేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. బుధవారం ప్రారంభమైన 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ అభినందనలు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నాం. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించాం. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దష్టి సారించాం. గ్రామీణ స్థాయిలో పాలనా సామరధ్యల పెంపు కోసం కషి చేయాలి. మారుమూల గిరిజన గ్రామాల అభివద్ధిపైనా కలెక్టర్లు దష్టి పెట్టాలి. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను అభినందిస్తున్నానని పేర్కొన్నారు.




## ఇథియోపియాలో 'వందేమాతరం'

- పులకించిపోయిన ప్రధాని మోదీ
- ఇథియోపియా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- మోదీ గౌరవార్థం విందు ఏర్పాటు చేసిన ఇథియోపియా ప్రధాని
- విందులో 'వందేమాతరం' ఆలపించిన స్థానిక గాయకులు
- సంతోషం వ్యక్తం చేస్తూ చప్పట్లతో అభినందించిన ప్రధాని
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

## పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు

- మెడికల్ కాలేజీలపై క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు
- పీపీపీ విధానంలో నిర్మించినా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని వెల్లడి
- విమర్శలకు భయపడబోమని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- రుషికొండ ప్యాలెస్‌పై రూ.500 కోట్లు వృధా చేశారని ఆరోపణ
- గత ప్రభుత్వ అనాలోచిత విధానాలతో రాష్ట్రం అప్పులపాలైందని వెల్లడి
- సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్న చంద్రబాబు



**అమరావతి**

రాష్ట్రంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నిర్మించే వైద్య కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని, వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వస్తున్న విమర్శలలో ఎలాంటి వాస్తవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన ఐదవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీపీపీ విధానంపై పూర్తి స్థాయి స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలను మరింత మెరుగు పరిచి, ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో - మిగతా3లో

# పవన్ కళ్యాణ్ కొత్త స్ట్రాటజీ..
# తమిళనాడు, కేరళలో ట్రైనింగ్

**విజయవాడ :** ఉప్పాడ మత్స్యకారుల జీవనోపాధి పెంచేందుకు ఏపీ డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించిన సంగతి తెలిసిందే. వంద రోజుల ప్రణాళికను ప్రకటించిన పవన్ కళ్యాణ్.. అందుకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ఉప్పాడ మత్స్యకారులకు కేరళ, తమిళనాడుల్లో శిక్షణ ఇప్పించారు. తమిళనాడు వెళ్లిన బృందానికి కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, ఆధునిక మార్కెటింగ్ వ్యవస్థలపై శిక్షణ అందించారు. అలాగే కేరళలో మోడల్ ఫిషింగ్ హార్బర్, అత్యాధునిక వలల తయారీపై ట్రైనింగ్ ఇచ్చారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఉప్పాడ తీర ప్రాంతంలోని మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓ సరికొత్త ఆలోచన చేశారు. ఇందుకోసం 100 రోజులు ప్రణాళిక ప్రకటించారు. ఈ ప్రణాళిక ప్రకారం ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు అధ్యయనం, అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. ఇందులో భాగంగా.. ఉప్పాడ మత్స్యకారులకు తమిళనాడు. కేరళ రాష్ట్రాలలో ట్రైనింగ్ అందించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలు అనుసరిస్తున్న టెక్నాలజీ సాయంతో.. ఉప్పాడ,




కాకినాడ తీర ప్రాంత మత్స్యకారులకు వసతులు కల్పించేందుకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయనే దానిపై మత్స్యశాఖ అధికారులు అధ్యయనం జరుపుతున్నారు. అందులో భాగంగా మత్స్య సంపదతో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అధునాతన పద్ధతులపై అధ్యయనం చేసేందుకు ఉప్పాడ మత్స్యకారులను తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు పంపించారు. డిసెంబర్ నెల 8వ తేదీన 60 మంది మత్స్యకారులు.. రెండు బృందాలుగా అక్కడకు వెళ్లారు. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం మీద రెండు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు ట్రైనింగ్ తీసుకున్నారు. అధునాతన కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్, మార్కెటింగ్ వ్యవస్థల ఏర్పాటుపై శిక్షణ తీసుకున్నారు. అలాగే హార్బర్ల సందర్శన, హ్యాచరీల్లో చేపల గుడ్లు పొదిగించడం, వలల తయారీ తదితర అంశాల్లో వీరికి ట్రైనింగ్ ఇప్పించారు. తమిళనాడుకు వెళ్లిన మత్స్యకారులకు.. చెన్నైలోని మండపం వద్ద ఉన్న సి.ఎస్.ఎం.సి.ఆర్.ఐలో కృత్రిమ, సహజ పద్ధతుల్లో సాగు చేస్తున్న కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్ గురించి శిక్షణ తరగతులు నిర్వహించారు. సముద్ర వనరుల దీర్ఘకాలిక సంరక్షణకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలను తెలియజేశారు. చేపల అమ్మకం, కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థ, మత్స్య సంపద గ్రేడింగ్, వేలం నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, సప్లై చైన్ వంటి అత్యాధునిక సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఇక కేరళ వెళ్లిన బృందానికి చేపలవేటలో సాంకేతిక మేళవింపు, స్థిరమైన ఆదాయార్జన, లాభదాయక విధానాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ పర్యటనల ద్వారా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అమలు చేస్తున్న అధునాతన విధానాలు, లాభాలపై ఉప్పాడ మత్స్యకారులకు అవగాహన కలిగిందని అధికారులు చెప్తున్నారు.

# కోనసీమలో మొసళ్ల భయం

**అమలాపురం :** కోనసీమ లంక భూముల్లో మొసలి భయం తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. గోదావరి వరదల్లో కొట్టుకువచ్చిన మొసలి లంక భూముల్లోని నీటి మడుగుల్లో ఉండడంతో ఇప్పుడు లంక రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో కోనసీమ ప్రాంతంలో పంటకాలువల్లోకి కనిపించిన మొసలి సుమారు నెల రోజుల పాటు తీవ్ర భయాన్ని అయితే కలిగించింది. ఎట్టకేలకు బంధించిన అధికారులు రంపచోడవరం అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఇప్పుడు అయినవిల్లి లంక ప్రాంతంలో మొసలి తీవ్ర భయాందోళనలు సృష్టిస్తోంది..ఈ ఏడాది ఆరుసార్లుకుపైగా గోదావరికి వరదలు పోటెత్తాయి.. సాధారణంగా వరదలకు పాములు, కొండచిలువలు, జింకలు ఇతరాత్ర జంతువులు వరద ప్రవాహానికి కొట్టుకువచ్చిన సందర్భాలు చాలానే ఉంటుంటాయి. అయితే ఇప్పుడు గోదావరి వరదలకు ఎక్కడి నుంచి కొట్టుకు వచ్చిందో తెలియదు కానీ ఓ మొసలి లంక నీటి మడుగుల్లో తిష్టవేసి భయపెడుతోంది. మూడు రోజుల క్రితం మొసలి జాడ లభ్యమైన నాటి నుంచి లంక భూముల్లో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం కె.గంగవరం మండలాల సరిహద్దు ప్రాంతాల్లోని లంక భూముల్లో ఉన్న నీటి మడుగుల్లో మొసలి ఉందన్న వార్త స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రాంతంలో పశువులను మేపుకునేందుకు తరచూ రైతులు వస్తుంటారు. మరోపక్క ఉద్యాన పంటలు అయిన మొక్కజొన్న, కాయగూరల పంటలు పండిస్తుంటారు. ఈ నీటి మడుగుల్లో ఉన్న నీటిలో మొసలి సంచరిస్తుందని నిర్ధారణ అవ్వడమంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. అటు పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు కూడా ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ డీఎఫ్‌వో ప్రసాదరావు ఆధ్వర్యంలో మొసలిని బందించేందుకు సుమారు 10 ఎకరాలకుపైబడి ఉన్న నీటి మడుగుల్లో ట్రాప్ బోన్ ఏర్పాటు చేశారు. అయితే సోమవారం కూడా బోన్‌లో మొసలి చిక్కలేదు. మరోపక్క పి.గన్నవరం సీఐ ఆర్ భీమరాజు స్థానిక ఎస్సైతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. అయితే మొసలిని చూసేందుకు సమీప ప్రాంతాల నుంచి లంకలోకి చాలా మంది తరలివస్తుం డడంతో వారిని నియంత్రించి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. లంక భూముల్లో ఇటుక బట్టీల కోసం తవ్విన గుంతలే ఇప్పుడు నీటి మడుగులుగా మారాయి. ఇవి చాలా లోతులో నీటితో నిండి ఉండడం కనిపిస్తోంది. అయితే వారం రోజుల క్రితం అయినవిల్లి లంక ప్రాంతంలో ఓ మొసలి స్థానిక మత్స్యకారులకు కనిపించింది. తీవ్ర భయాందోళనలకు గురైన మత్స్యకారులు ఈ సమాచారాన్ని స్థానిక రైతులకు చేరవేశారు. రైతులు, కొంత మంది యువకులు కలిసి మొసలిని నిర్ధారించేందుకు గస్తీ కాశారు. నీటి మడుగు ఉన్న ప్రాంతంలో గట్టుమీద కొంత మంది యువకులకు కనిపించడంతో భయాందోళనలతో అటవీశాఖ అధికారులకు ఈసమాచారాన్ని తెలిపారు. అటవీశాఖ అధికారులు రంగ ప్రవేశం చేసి చెరువులో మొసలి ఉందన్న విషయాన్ని ధృవీకరించారు. నీటి మడుగుల్లో ఉన్నమొసలి ఒకటా లేక రెండా అన్న మీమాంస స్థానిక ప్రజలనుంచి వ్యక్తం అవుతోంది.. చాలా మంది ఈ నీటి మడుగుల్లో మరో మొసలి ఉందని స్థానిక యువకులు చెబుతున్నారు. అయితే దీనిని అటవీశాఖ అధికారులు మాత్రం ధృవీకరించలేదు..

# చంద్రబాబు మారినట్టేనా
# ఏమైంది.. ఆ నాటి దూకుడు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నాటి నుంచి 2025 వరకూ ఏ మాత్రం రాజకీయంగా మారలేదు. ఆయన రాజకీయ నిర్ణయాలను వేగంగా తీసుకోలేకపోతున్నారని సొంత పార్టీ నేతలే అంటుంటారు. వేగంగా నిర్ణయాలు తీసుకోకపోవడం ఒకరకంగా చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అలాగే అనేక సార్లు టీడీపీ ఓటమి పాలయింది. అయినా సరే చంద్రబాబు నాయుడు వ్యవహారశైలిలో మార్పు రాలేదు. గతంలో తక్కువ నియోజకవర్గాలు ఉన్నప్పుడు అదే తీరు. ఇప్పుడు 98 శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చినప్పటికీ అదే రకంగా వ్యవహరిస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు స్వతహాగా పార్టీ పరంగా క్విక్ డెసిషన్ తీసుకోలేరు. ఇందుకు ఉదాహరణ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్సెస్ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మధ్య చిచ్చు చల్లారలేదు. ఎన్ని సార్లు వార్నింగ్ లు ఇచ్చినా తిరువూరు పంచాయతీకి తెరపడలేదు. తాజాగా వరుస పోస్టులతో ఎంపీ వర్గానికి ఎమ్మెల్యే కొలికపూడి నిద్రలేకుండా చేస్తున్నారు. ఇటీవల కొలికపూడి ఓ మహిళతో ఉన్న ఫోటోను టిడిపి



నేతలు విడుదల చేయడం టిడిపి సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. కౌంటర్ గా ఇద్దరు నేతల ఫోటోలను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోస్టు చేశారరు. తిరువూరుకు చెందిన బుడ్డయ్య , చెరుకూరి రాజేశ్వరరావులు మహిళలతో ఉన్న ఫోటోలను విడుదల చేసిన కొలికపూడి రాజేశ్వరరావు ఇల్లు కూడా చూస్తారా...? అంటూ పోస్టులు పెట్టారు. దీంతో కొలికపూడి పై ఎంపీ చిన్ని వర్గం రగిలిపోతుంది. ఏఐ ఫోటోలు విడుదల చేశారంటూ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మండిపడుతుంది. మరొకవైపు నెల్లూరుతో పాటు మిగిలిన ప్రాంతాల్లో వైసీపీ నేతలను పార్టీలో చేర్చుకోవడంపై కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది కాలం కూడా లేని పదవుల కోసం ఇతర పార్టీల నుంచి నేతలను తీసుకు వచ్చి అప్పటి వరకూ పనిచేసిన వారికి ఇబ్బందులు పెడతారా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. గతంలో వైఎస్ జగన్ కూడా ఇలాగే చేసి సొంత పార్టీ క్యాడర్ నుంచి అసంతృప్తిని ఎదుర్కొన్నారు. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ కొందరు టీడీపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ సమయంలో వైసీపీ నుంచి నేతలను అరువు తెచ్చుకుని తమపై రుద్దుతారా? అని నెట్టింట తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద నాటికి.. నేటికి చంద్రబాబు రాజకీయ నిర్ణయాల్లో మాత్రం మార్పు లేదన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట.

# లగ్జరీ హోటల్‌గా రుషికొండ ప్యాలెస్

**విశాఖపట్టణం :** విశాఖపట్నం రుషికొండపై నిర్మించిన వివాదాస్పద భవనాలను లగ్జరీ హోటల్‌గా మార్చేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. టాటా గ్రూప్‌కు చెందిన ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ ఎఊఅఒ-తాజ్ (గ్రూప్) , లీలా ప్యాలెస్ హోటల్స్ సహా లెమన్ ట్రీ, మహీంద్రా, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే హోటల్‌గా ఉపయోగించడానికి సాధ్యమా కాదా అన్నదానిపై కొన్ని అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చర్చలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం వివిధ ఆప్షన్లను ఖరారు చేసిన తర్వాత తమ సిఫాంసులను ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ముందు ఉంచనుంది. ఈ భవనాలను పర్యాటక రంగంలో ఆదాయ వనరుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం సమావేశం అయిన మంత్రుల బృందం .. మరోసారి సమావేశం తర్వాత సిఫారసులు సమర్పించే అవకాశం ఉంది.రుషికొండ భవనాలను లగ్జరీ హోటల్‌గా అభివృద్ధి చేయాలని పలు ప్రముఖ హోటల్ చైన్‌లు ప్రతిపాదనలు సమర్పించాయి. టాటా గ్రూప్ , లీలా ప్యాలెస్, లెమన్ ట్రీ, మహీంద్రా హాలిడేస్, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును చేపట్టడానికి ఆసక్తి వ్యక్తం చేశాయి. అయితే, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యత, పర్యావరణ అనుమతులు, నిర్మాణ ఖర్చులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలపై కొన్ని సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ అంశాలపై ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి. కొన్ని సంస్థలు పూర్తి స్థాయి లగ్జరీ రిసార్ట్‌గా మార్చాలని, మరికొన్ని మైస్ అంటే మీటింగ్స్, ఇన్‌సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచిస్తున్నాయి వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రుషికొండపై సుమారు రూ.450 కోట్లతో ఈ భవనాలు నిర్మించారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నిర్మాణం జరిగినా, పర్యావరణ ఉల్లంఘనలు, ధన దుర్వినియోగం ఆరోపణలతో వివాదాస్పదమయ్యాయి. 2024 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ భవనాల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవడానికి ఆగస్టు 2025లో మంత్రుల బృందం ను ఏర్పాటు చేసింది. అక్టోబర్ 2025లో ప్రజల నుంచి, సంస్థల నుంచి సూచనలు కోరగా పలు ప్రతిపాదనలు వచ్చాయి. అందులో అంతర్జాతీయ కాన్సులేట్‌లు, పర్యాటక హబ్, వెడ్డింగ్ డెస్టినేషన్ వంటి ఐడియాలు ఇచ్చారు. ప్రస్తుతం భవనాలు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్నాయి. వీటి కోసం భారీగా ఖర్చు పెట్టినందున దానికి తగ్గ ఆదాయం వచ్చేలా చూడాలని టూరిజంకు ఆర్థిక లాభం ఉండాలని ప్రయత్నిస్తోంది.

## పవన్, లోకేష్ పనితీరు అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

ఆయా కళాశాలల్లో అందుతాయి, సీట్లు కూడా పెరిగాయి. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్ధతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. 'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు.

## యువగళం పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నాం

-మొదటిపేజీ తరువాయి

అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హోంమంత్రి గారు పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం గారు, డిప్యూటీ సీఎం గారి చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హోం మంత్రి గారికి, అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.

## పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదు...

-మొదటిపేజీ తరువాయి

కూడిన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. "పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నా, అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే కొనసాగుతాయి. వాటి నిర్వహణ, నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. ఈ కళాశాలల్లో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స అందుతుంది. సీట్లు కూడా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సైతం అనేక ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలోనే చేపడుతోంది. రోడ్లను పీపీపీ ద్వారా నిర్మిస్తే అవి ప్రైవేటు వ్యక్తులవి అయిపోతాయా? కేవలం విమర్శల కోసం మాట్లాడితే భయపడేది లేదు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది" అని ముఖ్యమంత్రి అన్నారు.

### గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు విమర్శించారు. "రూ.500 కోట్లతో రుషికొండలో ప్యాలెస్ నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేశారు. ఆ డబ్బుతో రెండు అత్యాధునిక మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయ్యేది. ఇప్పుడు ఆ ప్యాలెస్ నిర్వహణ ప్రభుత్వానికి పెను భారంగా మారింది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితులు ఉండేవి. 13 నుంచి 14 శాతం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అనవసరపు ఖర్చులతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు" అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆ అప్పులను రీ-షెడ్యూల్ చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు.

### 'సూపర్ సిక్స్' సూపర్ సక్సెస్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "పేదలకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతోనే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను ప్రతినెలా ఒకటో తేదీనే అందిస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ లబ్ధి చేకూరుస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు రెండు విడతల్లో రూ.14 వేలు అందించాం. దీపం-2.0, స్త్రీశక్తి పథకాలతో పాటు మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశాం. డ్వాక్రా, మెప్మా సంఘాలను అనుసంధానం చేసి మహిళలను బలోపేతం చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టి అందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని ఆయన వివరించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలకు ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో వైద్యారోగ్యం అందించాలని కలెక్టర్లకు సూచించారు.

## మీ చేతిలోనే గ్రామాల
## సమాచారం, నిధులు.. వివరాలు

**నెల్లూరు :** గ్రామాలు, పల్లెల అభివృద్ధికి ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, చర్యలు చేపడుతుంటాయి. వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేస్తుంటాయి. రోడ్లు, కరెంట్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల దగ్గర నుంచి స్కూళ్లు, ఆస్పత్రులు వంటి నిర్మాణాల వరకూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అనేక చర్యలు తీసుకుంటూ ఉంటాయి. అయితే మీ ఊరికోసం ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించింది.. ఏయే పనులు చేపట్టారనే సంగతి మీకు తెలుసా.. అలాగే కేటాయించిన నిధులలో ఏయే పనుల కోసం ఎంతెంత ఖర్చు చేశారనే దానిపై మీకు అవగాహన ఉcదా.. ఇలాంటివాటి వివరాలు అందించేందుకు ప్రభుత్వం ఓ యాప్ అందుబాటులోకి తెచ్చింది. ఈ మొబైల్ యాప్ సాయంతో మీ ఊరికి ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించింది.. అందులో ఎంత ఖర్చు చేశారు.. ఏయే పనులు చేపట్టారనే సంగతి తెలుస్తుంది.ప్రజలకు ఈ వివరాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2020లో గ్రామ స్వరాజ్య పేరుతో ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మీ ఊరికి ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందనే విషయాలు తెలుసుకునేందుకు ఈ యాప్ ప్లేస్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత యాప్‌లోకి వెళ్లి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ వివరాలను ఎంచుకోవాలిఆ తర్వాత సబ్మిట్ చేస్తే.. ఈఆర్ డిటైల్స్, అప్రూవ్డ్ యాక్టివిటీస్, ఫైనాన్షియల్ ప్రోగ్రెస్ అనే మూడు ఆప్షన్లు ఉంటాయి. అందులో అప్రూవ్డ్ యాక్టివిటీస్ ఆప్షన్ మీద క్లిక్ చేసిన వెంటనే.. ఏయే పనులకు ఎంత నిధులు ఖర్చు చేశారో తెలుసుకోవచ్చు. అలాగే ఫైనాన్షియల్ ప్రోగ్రెస్ మీద క్లిక్ చేస్తే.. ఏ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని నిధులు వచ్చాయనేదీ తెలుస్తుంది.మరోవైపు పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభఆ ప్రాతిపదికన నిధులు విడుదల చేస్తుంటాయి. ఏటా విడుదల చేసే ఈ నిధుల సాయంతో ఆయా పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతులకు ఖర్చు చేస్తుంటారు. అలాగే ఆర్థిక సంఘం నిధులు, వెనుకబడిన జిల్లాలకు నిధుల కింద కూడా పంచాయతీలకు నిధులు కేటాయిస్తుంటారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!

### షాలేము మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకల నిర్వహణ..!

**వరికుంటపాడు డిసెంబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్) :** వరికుంటపాడు మండలం జడదేవి గ్రామంలో షాలేము మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, చర్చి పాస్టర్లు ఎమ్మెల్యే గారిని పూలమాలలతో, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.., క్రిస్మస్ పండుగ అనేది శాంతి, ప్రేమ, కరుణ, దయ వంటి మా నవీయ విలువలను ప్రపంచానికి చాటిచెప్పే మహత్తర వేడుక అని అన్నారు. ఇటువంటి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. అనంతరం




ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్లను ఆవిష్కరించి, చర్చి పాస్టర్లకు నూతన వస్త్రాలను బహుమతిగా అందజేశారు. కూటమి ప్రభుత్వం పాస్టర్ల సేవలను గుర్తించి నెలకు రూ. 5,000 గౌరవ వేతనం అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఇది ప్రభుత్వానికి అన్ని మతా ల పట్ల ఉన్న సమాన గౌరవానికి నిదర్శనమని అన్నారు. గ్రామా లలో నివసించే ప్రజలంతా మతభేదాలు మరిచి సర్వ మత సౌభ్రాతృత్వంతో అన్ని పండుగలను కలిసి జరుపుకో వాలని ఆ యన పిలుపునిచ్చారు. సమైక్యతే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.అదేవిధంగా, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకల నియో జకవర్గం లోని అన్ని చర్చిలకు స్వీట్లు, తినుబండారాలను అ ందజేస్తున్నామని, ఈ సంవత్సరం కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వాటిని అందజేయనున్నట్లు ఎమ్మెల్యే గారు తెలి పారు. చర్చి పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, స్థానిక నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా సబ్సిడీ రుణపత్రాల పంపిణీ..!



**వింజమూరు డిసెంబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయమునందు వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పురొంపిదొడ్ల గ్రామంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా డ్వాక్రా సంఘాలకు సబ్సిడీ రుణాల పంపిణీ ద్వారా గ్రామీణ మహిళలకు జీవనోపాధి అవకాశాలు పెంచడం, చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పథకం కింద అర్హులైన మల్లిశెట్టి.లక్ష్మీ, మోరం.లక్ష్మమ్మలకు స్థానిక యువ నాయకులు మార్నేని రామకృష్ణ, డ్వాక్రా సంఘాధికారి (ఎ.పి.ఎం) సుధాకర్ సమన్వయంతో రుణాలు మంజూరు చేయబడినాయి. ఈ మంజూరైన రుణపత్రాలను ఉదయగిరి శాసనసభ్యులు గౌరవనీయులు కాకర్ల సురేష్ గారి చేతుల మీదుగా లబ్ధిదారుల అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ..,ఓసీ మరియు బీసీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు 25 శాతం సబ్సిడీ, ఎస్సీ మరియు ఎస్టీ వర్గాల లబ్ధిదారులకు 35 శాతం సబ్సిడీతో ప్రభుత్వ పరంగా అందించబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే స్థానిక నాయకులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మహిళల అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుండ్ల నరసింహారావు, మద్దినేని తిరుపాలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేను "పుట్టి - పెరిగిన" రాజంపేట ప్రాంత అభివృద్దే! నాకు ముఖ్యం!!

### రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు

### ఉప్పొంగిన ప్రజా ఉద్యమం రాజంపేట



**రాజంపేట డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటి ంచాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో -8- వరోజు"రిలే నిరాహా రదీక్ష" దీక్షలో పాల్గొన్న జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు.వారితోపాటు జనసేన శ్రేణులు కూటమి శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి సంఘీభావం తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆశేష ప్రజానికం.శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మరియు నాయకులు ప్రజ లు.స్తంభించిన రాజంపేట పాత బస్టాండ్ సర్కిల్. జేఏసీ సభ్యులు నిర్వహించిన మానవహారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు.

## అమ్మనమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన

### - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాజంపేట మండలం, మదన గోపాల పురం,ఇసుకపల్లె ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు కొందూరు శరత్ కుమార్ రాజు గారి పెద్దమ్మ కొండూరు అమ్మానమ్మ గారు అనారో గ్యంతో మృతి చెందగా నేడు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన నియోజ కవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజుఅనంతరం వారి కుటుంబ సభ్యులు,కుమారుడు కొండూరు వెంకటేశ్వరరాజు గారినీ ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రనారాయణ రాజు, బిజెపి నాయకులు మహేశ్వర రాజు, దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బలిజ పల్లెలో త్రాగునీటి సమస్యను తీర్చిన

### రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు చమర్తి ఆదేశం ?రాజంపేట పట్టణం బలిజపల్లి 13వ వార్డు నందు ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న వారు చమర్తి దృష్టికి తేవడంతో వారి సమస్యను వెంటనే పరిష్కరించిన చమర్తి ?అదేవిధంగా ప్రజలు అడిగిన వెంటనే స్పందించి నీటి దాహార్తి తీర్చిన రాజంపేట ఆప ద్బాంధవుడు చమర్తి ?చమర్తిని సన్మానించి అభినందించిన బలిజపల్లి ప్రజలు ?ఈ కార్య్ర కమంలో రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మునిసిపల్ కౌన్సిలర్లు గుగ్గిళ్ళ చంద్రమౌళి,గుణకల చిన్న, రాజంపేట పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, , పొట్టి సుబ్బరాయుడు, బాలాజీ, కూరగాయలు ప్రసాద్, నవీన్, పలువురు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## లెక్చరర్ పై దాడి పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ



**నందలూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** నందలూరు ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న వసంతరావును బుధవారం యధావిధిగా తన విధులకు వెళుతున్న సమయంలో నందలూరు బస్టాండ్ కూడలిలో స్థానికంగా ఉన్న వ్యక్తులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న విద్యార్థులు లెక్చరర్ తో కలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అయితే స్థానిక నాయకుల జోక్యం చేసుకొని పంచాయతీ చేసి సమస్యను సద్దుమణిగించే ప్రయత్నం చేస్తున్నారని ఘటనా స్థలంలో ఉన్న వారు ఆరోపిస్తున్నారు.

## ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటాం

### - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాజంపేట పట్టణం గాంధీ సెంటర్ నందు పర్యటిస్తూ గత రాత్రి అగ్నికి ఆహుతి అయిన షేక్ ఇర్ఫాన్ కు చెందిన ఫ్రూట్స్ షాపును సందర్శించి ప్రమాద ఘటనపై నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఆరా తీశారు.అదేవిధంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి షాపు యజమానితో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని,అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రమాద ఘటన మానవ తప్పిదం అయితే కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్



**బద్వేల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రామాంజనేయ నగర్ లో నిర్వహించిన పన్ను వసూలు కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘునాథరెడ్డి, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ నెలాఖరులోగా పన్నులు వడ్డీ లేకుండా చెల్లించాలని ప్రజలకు సూచించారు. లేదంటే జనవరి ఒకటవ తేదీ నుండి వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందన్నారు పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా - ఎమ్మెల్యే కాకర్ల..!

### ప్రజల సమస్యలే తన సమస్యలని చాటిన ఎమ్మెల్యేకాకర్ల..!



**వింజమూరు డిసెంబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు, తమ క్యాంపు కార్యా లయంలో ప్రజలతో నేరుగా సమావేశమై వారి అర్జీలు, సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గారిని కలిసి తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను వివరించారు.ప్రజలు వినిపించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే గారు ఎంతో శ్రద్ధగా, ఓర్పుతో విని, వాటి తీవ్రతను అర్థం చేసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యలపై పూర్తి వివరాలు తెలియజేస్తూ వీలైనంత త్వరగా పరిష్కారం చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి, ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గారి స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా కాకర్ల సురేష్ తెలిపారు.

## బీదా కు జిల్లా అధ్యక్ష పదవి రావడం పట్ల గూడా హర్షం..

### వింజమూరు టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి...



**వింజమూరు డిసెంబర్ 17(ప్రజా జ్యోతి న్యూస్) :** శాసన మండల సభ్యులు బీదా రవిచంద్ర యాదవ్ గారికి నెల్లూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులుగా పదవి రావడం పట్ల వింజమూరు టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీదా రవిచంద్ర అంకితభావంతో పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. నాయకులను సమన్వయం చేయడం ఆయనకే సాధ్యమన్నారు. పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, పదవులను అలంకారప్రాయంగా కాకుండా, వన్నె తేవడం ఆయనకు ఆయనే చాటి అన్నారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర కు పదవి ఇచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ గారికి, రాష్ట్ర అధ్యక్షులు వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. బీదా రవిచంద్ర గారికి గూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొప్పోలి బస్టాండు వద్ద ద్విచక్ర వాహనం ఢీ - మహిళకు తీవ్ర గాయాలు

### రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన బైక్ - రిమ్స్కు తరలింపు



**డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వల్లూరు మండల పరిధిలోని కొప్పోలి బస్టాండు సమీపంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. పెద్దపుత్త నుంచి కడప వైపు వెళు న్న ద్విచక్ర వాహనం, హెూటల్ సమీపంలో రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మహిళ పుత్తచిన్నాయపల్లి గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన మహిళను కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టూ టౌన్ సీఐ గా విశ్వనాథ్



**డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు టూ టౌన్ నూతన సిఐ గా పి.వంశీనాథ్ నియమితులయ్యారు. ఈయన గతంలో దేవనకొండ సిఐగా పనిచేశారు. అలాగే గతంలో ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ గా విధులు నిర్వర్తించిన సదాశివయ్య కడప టూ టౌన్ కు బదిలీ అయ్యారు.

# ఫ్రీ బస్ స్కీమ్ పేరుతో దోపిడీ

### రాయచోటి డిపోలో విద్యార్థి నుంచి అక్రమ వసూలు

**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న శ్రీ శక్తి ఉచిత బస్ ప్రయాణ పథకంను కొందరు ఆర్టీసీ దగ్గర దూరమ ఉద్యోగులు తమ వ్యక్తిగత లాభాలకు వాడుకుంటున్నారా? అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్టీసీ డిపో పరిధిలో జరిగిన తాజా ఘటన ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.రాయచోటి నుంచి మల్లూరు వెళ్లే ఓ కళాశాల విద్యార్థి ఆసాధి సుశాంత్ వద్ద చెల్లుబాటు అయ్యే బస్ పాస్ ఉన్నా, కండక్టర్ టికెట్ ఇవ్వలేదు. బదులుగా ?20 నగదు లేదా ఫోన్ పే ద్వారా వ్యక్తిగత నంబర్కు చెల్లింపులు చేయించి, పురుషుడైన ఆసాధి సుశాంత్ అను విద్యార్థికి "శ్రీశక్తి %-% మహిళల ఉచిత టికెట్" జారీ చేసినట్టు బాధితుడు ఆరోపిస్తున్నాడు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఫ్రీ టికెట్ మహిళలకు మాత్రమే



వర్తించాల్సి ఉండగా, పురుష ప్రయాణికుడికి ఇవ్వడం ఒక వైపు తప్పయితే, మరో వైపు టికెట్ పేరుతో డబ్బులు వసూలు చేయడం నేరంగా పరిగణించాల్సిన అం శమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కేవ లం నిర్లక్ష్యం కాదు, స్పష్టమైన అక్రమం అని వారు అంటున్నారు.ఈ ఘటనపై స్పం దిం చిన స్థానికులు, ఆర్టీసీ డిపో మేనేజర్తో పాటు జిల్లా ఉన్నతాధికా రులు తక్షణమే స్పందించి, సంబంధిత కండక్టర్పై కఠిన చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తు న్నా రు. అలాగే ఫ్రీ బస్ స్కీమ్ అమలులో జరు గుతున్న అక్రమాలపై జిల్లా స్థాయి విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరుతు న్నారు.ప్రజల కోసం రూపొ ందించిన సం క్షేమ పథకాలే ప్రజలను మోసగించే ఆయు ధాలుగా మారితే, ప్రభుత్వంపై నమ్మకం ఎలా నిలుస్తుంది? అన్న ప్రశ్న ఇప్పుడు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## అమ్మనమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు




**రాజంపేట డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాజంపేట మండలం, మదన గోపాలపురం,ఇసుకపల్లె ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు గారి పెద్దమ్మ కొండూరు అమ్మానమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజుఅనంతరం వారి కుటుంబ సభ్యులు,కుమారుడు కొండూరు వెంకటేశ్వరరాజు గారినీ ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రనారాయణ రాజు, బిజెపి నాయకులు మహేశ్వర రాజు, దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించండి - డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 17 :** గురువారం ఆళ్లగడ్డ లోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ అనంతరం గవర్నమెంట్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న హేమంత్ నాయక్ ను పిలిపించి ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు ( కడప కర్నూలు అనంతపురం, చిత్తూరు నెల్లూరు ) కర్నూలు క్రికెట్ అండర్ 14 జట్టుకు ప్రాతినిధ్యం వహించి సౌత్ జోన్ టోర్నమెంట్లో ఉత్తమ ఫాస్ట్ బౌలర్ గా గుర్తింపు పొంది , సౌత్ జోన్ జట్టుకు ఫాస్ట్ బౌలర్ గా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని రాబోయే రోజుల్లో ఇంకా శిక్షణ చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని , డీఈవో జనార్దన్ రెడ్డి మరియు ఎంఈఓ వివేకవర్ధిని అభినందిస్తూ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు రాణి కి అభినందనలు తెలిపారు పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు మేము అన్ని విధాలుగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు తోడ్పాటును క్రీడలను ప్రోత్సహిస్తాము అని డీఈవో అన్నారు.

## కడపలో మెగా జాబ్ మేళా

### యువతకు ఉపాధి అవకాశాల దిశగా మరో ముందడుగు




**డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నియోజకవర్గ మరియు జిల్లా యువతీ-యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా, మెప్మా - నిపుణ ఆధ్వర్యంలో డిసెంబర్ 20వ తేదీన కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, అన్ని గ్రాడ్యుయేట్లు, పీజీలు, ఫార్మా, నర్సింగ్ చదివిన యువతీ-యువకులు పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. జస్ట్‌డయల్, రిలయన్స్, టాటా, అపోలో, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కడప నుంచి సుమారు రెండు వేల ఐదు వందల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా ఎక్కువ సంఖ్యలో ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాధవి రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా వరుసగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, అదే క్రమంలో ఈ మెగా జాబ్ మేళా కూడా కీలకంగా నిలవనుందని ఆమె తెలిపారు.ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ప్రతి యువతీ-యువకుడు డిసెంబర్ 20న గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్లో జరిగే ఈ మెగా జాబ్ మేళాలో తప్పనిసరిగా పాల్గొని మంచి భవిష్యత్తు దిశగా అడుగు వేయాలని ఆమె కోరారు.

## ఘనంగా ఏపీ పీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిల రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 17 :** ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ అయినటువంటి వైయస్ షర్మిల రెడ్డి పుట్టినరోజు సెలబ్రేషన్ ను బరగోడ్ల హుస్సేన్ భాష ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ సందర్భంగా బర గోడ్ల హుస్సేన్ భాష మాట్లాడుతూ దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవల గుర్తించుకొని ఉక్కు మహిళగా బిరుదులు ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆంధ్ర ఉక్కు మహిళ అంటే షర్మిలమ్మ అనే లాగా పార్టీ కోసం ప్రజల సంక్షేమ కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోడం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలకు అందరికీ అధికారాన్ని ఇప్పించాలి అని తాపత్రయంతో ఆమె అలుపెరుగని పోరాటం చేస్తా ఉంది ఆమెకు సహకారంగా మనమందరం నిలిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చుకొని ఆంధ్ర రాష్ట్ర మొట్ట మొదటి మహిళా ముఖ్యమంత్రిని చేసుకుందాం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ మజీద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమిత్ర కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సుదీర్ పాల్ గారు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెస్లీ నంద్యాల జిల్లా నాయకులు భాషా డిసిసి ఉపాధ్యక్షులు సిరివెళ్ల మండల నాయకులు సలీం అధ్యక్షులు చాగలమరి మండలాధ్యక్షులు గౌసేపాక్ ఆళ్లగడ్డ నాయకులు రంసుద్దీన్ చాంద్,సుబ్బయ్య ఆళ్లగడ్డ మండల ఉపాధ్యక్షులు ఉనముల శేఖర్, హారం రషీద్, పవన్ సాదిక్, షరీఫ్, శంషుద్దీన్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగులను విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం

### -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ విమర్శ.



**బద్వేల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తున్నదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆరోపించారు. బుధవారం బద్వేల్ లోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన బద్వేలు, గోపవరం మండలాల కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగుల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ఆరు మాసాలలోగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి పెద్దలు, అధికారం చేపట్టి ఏడాదిన్నర కాలం ముగిసినా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సీని 2023 జూలై మాసం నుండి అమలు చేయాల్సినప్పటికీ, గడువు పూర్తయి రెండున్నరేళ్లు దాటినా పిఆర్సీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించే దిశగా ఆలోచనే చేయడం లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా అమలు చేయాల్సిన డీఏ లను సైతం సకాలంలో ఇవ్వడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్లో ఉండగా ఒక్కడిఏ తో సరిపెట్టారన్నారు. ఏడాదిన్నర కాలంలో కేవలం 8500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా 25 వేల కోట్ల పైబడి బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు బకాయిలు అడిగినా, పిఆర్సీ అడిగినా ఖజానా ఖాళీగా ఉందంటూ చెప్పడం సరి కాదన్నారు. ఖజానా ఖాళీగా ఉంటే సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు. తక్షణం 12వ పిఆర్సీని ప్రకటించి, పిఆర్సీ అమలు అయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ఆర్భాటపు ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రభుత్వ బడుల్లోని బడుగులకు విద్యను అందకుండా చేస్తున్నదని ఆరోపించారు. సాల్ట్ పథకం ఒప్పందంలో భాగంగా విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నదని విమర్శించారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ జూన్ మాసంలో చేపట్టిన బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేని కారణంగా అనేకమంది ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారన్నారు. వారి స్థానంలో అక్కడమిక్ ఇన్స్టక్టర్లను నియమించి, ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తామని ప్రకటించినప్పటికీ కొద్దిమంది నియామకాలకు మాత్రమే చర్యలు చేపట్టారన్నారు. తక్షణమే వారిని రిలీవ్ చేసి బదిలీ పొందిన స్థానాలకు పంపాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పోరుబాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యుటిఎఫ్ బద్వేల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండల అధ్యక్షులు పి.తిరుపాల్ రెడ్డి, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య సీనియర్ నాయకులు వీరదాసరి క్రిస్టఫర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.కంచిరెడ్డి, ఎస్.మస్తాన్ వలి, ఎ.లాజరస్, సుబ్బరాజా, ఓబన్న, ఎన్.పవన్ కుమార్, సాగర్, వెంకట రమణ, కె.థామస్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం కుమార్




**తుగ్గలి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు పంట నమోదు కార్యక్రమం మరియు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చే మద్దతు ధర ఇన్సూరెన్స్ కానీ వర్తిస్తాయని తెలిపారు పంట మార్పిడి తప్పనిసరిగా వేసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు నియోజకవర్గంలో ఎరువుల కొరత ఎక్కడా లేదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సురేష్ బాబు, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి,బొందిమడుగుల గ్రామ నాయకులు సర్పంచ్ సలహాదారుడు ప్రతాప్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ మోహన్, గ్రామ నాయకులు ఇతర నాయకులు వీఐలు పాల్గొన్నారు.

## మురుమూరులో కల్వర్టు పనులకు శ్రీకారం చుట్టిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



**ఎటపాక,ప్రజాజ్యోతి డిసెంబర్ 17 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం మురుమూరు గ్రామంలో ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి గోదావరి వరకు ఉన్న మార్గంలో మండల పరిషత్ నిధులతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను బుధవారం వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ప్రారంభించారు.ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేక రైతులు ఎరువులు తరలించడం, పంటను కోసి ఇళ్లకు చేర్చడం వంటి పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా మిర్చి రైతులు రవాణా సౌకర్యం లేక నష్టాలు చవిచూశారని పేర్కొన్నారు.గత మండల పరిషత్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు తన కోటా నుంచి నిధులు మంజూరు చేయించి కల్వర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కల్వర్టు నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల పొలాల రైతులు పంటను సులభంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.గ్రామానికి నిధులు కేటాయించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైస్ ఎంపీపీకి గ్రామస్తులు, రైతులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పెనుబిల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చల్లకోటి రాంబాబు, బూత్ కన్వీనర్లు చల్లకోటి సతీష్, కొత్తపల్లి రమేష్, సీనియర్ నాయకులు పడాల సత్యనారాయణ, పడాల రమేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆందోళన.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 17 :** పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం రుద్రవరంలోని 1 వ సచివాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 నెలల నుంచి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. దీంతో తమ కుటుంబాలు పోషించుకోవడానికి భారంగా ఉందన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమకు అధికారులు ఆ కాస్త వేతనాలు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. 5నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో ఇల్లు గడవక పిల్లాపాపలతో పస్తు ఉండాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల వేతనాలు క్రమంగా తీసుకుంటున్న అధికారులకు తమ కష్టాలు ఎలా తెలుస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వేతనాలు మంజూరు చేయాలని పారిశుద్ధ్య కార్మికులు కోరారు. వేతనాలు చెల్లించకుంటే తాము పనులకు కూడా రాకుండా కూలి పనులకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.

## అనంతసాగరం మండలంలో నేటి నుండి ఏకికృత కుటుంబ సర్వే :ఎంపీడీఓ పి. ఐజాక్ ప్రవీణ్



**అనంతసాగరం డిసెంబర్ 17,ప్రజా జ్యోతి :** ఏకీకృత కుటుంబ సర్వే ( యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) నేటి నుండి అన్ని సచివాలయాల పరిధిలో ప్రారంభించాలని ఎంపీడీఓ పి. ఐజాక్ ప్రవీణ్ తెలియజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మరియు సచివాలయ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ పి ఐజాక్ ప్రవీణ్ పాల్గొని సచివాలయ సిబ్బంది అందరూ ఈ సర్వేకి సంబంధించిన యాప్ ను డౌన్లోడ్ చేసుకొని వారి క్లస్టర్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించాలని తెలిపారు. ఇందులో వ్యక్తిగత స్థాయి ప్రశ్నలు, సామాజిక వివరాలు, విద్య నైపుణ్యం, ఉపాధి ఆదాయం, కుటుంబ స్థాయి మొదలైన అంశాలపై ఈ సర్వే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈ సర్వే పూర్తి చేసిన తర్వాత ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా వివిధ పథకాలకు సంబంధించి ఈ సర్వేను ప్రామాణికంగా తీసుకొనబడుతుందని కావున సర్వే సమగ్రంగా నిర్వహించాలని ఎంపీడీఓ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీఓ రామచంద్రయ్య, డిప్యూటీ ఎంపీడీఓ జిఎస్ డబ్ల్యూఎస్ షానవాజ్, శిక్షకులుగా రాజేంద్ర, జాకీర్, నరసింహులు వ్యవహరించారు. పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

అధికారులు-సిబ్బంది పాల్గొన్న ప్రత్యేక కార్యక్రమం

**బాపట్ల డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ అధికా రులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని పండుగ వాతావరణాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతిబింబించారు. ఈ సందరరేగా క్రిస్మస్ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ మానవీయ విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. ప్రేమ, దయ, క్షమ వంటి గుణాలు వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా ప్రజాసేవలోనూ ప్రతిఫలించాలని సూచించారు. ఏసుక్రీస్తు మార్గం సమానత్వానికి ప్రతీక అని కలెక్టరేట్ ఏవో మ ల్లికార్జున రావు తెలిపారు. బేధాభిప్రాయాలకు తావులేకుండా సోదరభావంతో మెలగాలని అన్నారు. జిల్లా సమాచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ, కార్యాలయాల్లో పరస్పర గౌరవం, సహకార భావన కొనసాగితే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్మిని స్ట్రేషన్ విభాగం పర్యవే క్షకులు షేక్ షఫీ, కలెక్టరేట్ సిబ్బందితదితరులుపాల్గొన్నా రు.



## మొక్కజొన్న ,అపరాల పంటలను పరిశీలించిన జిల్లా వనరుల కేంద్రం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం లోలుగు ,కృషా?పురం ,జి సిగడాం మండలం సంతవురిటి గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా 2025 - 26 సీజన్ లో వేసిన మొక్కజొన్న , అపరాల పంటల సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందరేగా మొక్కజొన్న , అపరాల పంటలలో చేపట్టాల్సిన ఎరువుల యాజమాన్యం , పురుగు తెగల యాజమాన్యం గురించి రైతులకు పలు సూచనలు , సలహాలు అందజేశారు. వీటితోపాటు పంట సాగులో ఎదురయ్యే సమస్యలు , అధిక దిగుబడి అందించే విధానాలు, కలుపు నివారణ , చీడిపీడల నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ పరిశోధన కేంద్రం, రాగోలు శాస్త్రవేత్త డాక్టర్ పి. ఉదయ్ బాబు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్ వెంకటరావు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై సురేష్ , ఏ .ఈ.ఓ పి. ప్రవీణ్ కుమార్ ,లీలా మోహన్, వి. ఏ. ఏ లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పెన్షన్ దార్ల దినోత్సవం

- ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వర రావు

- విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా : ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** రణస్థలం మండల పరిధిలో ఎస్.టి.ఓ ఆఫీస్ దగ్గర ట్వింకిల్ హై స్కూల్ వద్ద జాతీయ పెన్షనర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమన్నారు. విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామన్నారు.అనంతరం పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ , కార్యదర్శి మాడుగుల రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు,పిసిని జగన్నాథం , డి.జి. ఎం ఆనంద రావు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- వినియోగదారులు గమనించి సహకరించాలి

- మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించుటకు ఇతర మరమత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ ,కింతలి సబ్ స్టేషన్స్ పరిది లో గల ప్రాంతాలకు రేపు 19 వ తేదీ శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్ గల లోలుగు , హెడ్క్వార్టర్స్ సంబంధించి ఇండస్ట్రియల్స్ కు , నందివాడ ఫీడర్ లో గల బురిడీ కంచరాం, నందివాడ, నరసాపురం అగ్రహారం, భగవాన్ దాస్ పేట, కేశవదాసు పురం, కింతలి పరిధిలో గల, కింతలి, దల్లవలస, సింగూరు, అచ్చిపోల వలస, బొడ్డేపల్లి, కనిమెట్ట, ధరంపురం, పెనుబర్తి మొదలవలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన క్రీడాకారులు

సూర్తీ సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కర్నూలు రక్తదాత శివ చౌదరిని

సత్కరించిన డోన్ డీ.యస్.పి శ్రీనివాస్



**డోన్ ప్రజా జ్యోతి :** డిసెంబర్ 13,14 తేదీల్లో బాపట్లలో జరిగిన స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్- 2025 అండర్-55 పోటీల్లో పాల్గొని గెలుపొంది ఉమ్మడి కర్నూలు జిల్లాకు పేరు తెచ్చిన క్రీడాకారులకు సూర్తీ సేవా సమితి ఆధ్వర్యంలో అతిథులు చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. ఈ పోటీల్లో పోల్ వాల్ట్, హై జంప్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన డోన్ మండలం కోచెర్వు నారాయణ స్వామిని డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కర్నూలుకి చెందిన పెద్దాసుపత్రి ఉద్యోగిణి మంజులవాణి, కర్నూలు మహిళా కానిస్టేబుల్ లలిత లు పరుగు పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచి పతకాలు సాధించినందుకు గాను వారిని అభినందిస్తూ పెద్దాసుపత్రి ఉన్నతాధికారులు, కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయలక్ష్మి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందరరేగా డోన్ డి ఎస్ పి మాట్లాడుతూ క్రీడాకారులకు మావంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని, ఇలాంటి క్రీడాకారులు ఎందరికో సూర్తీ అని అన్నారు. అదేవిధంగా 71 సార్లు రక్తదానం చేసిన కర్నూలు రక్తదాత శివ చౌదరిని డోన్ డి ఎస్ పి అభినందిస్తూ మెమెంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్తీ సంస్థ అధ్యక్షుడు సూర్తీ మధు సంస్థ సభ్యులు భాస్కర్, చంద్ర, మోహన రెడ్డి, శివయ్య, వసంత్, బ్లడ్ శివ, బ్లడ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మారెళ్ళ బొందిమడుగుల గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్యాం కుమార్



**తుగ్గలి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని మారెళ్ళ బొందిమడుగుల గ్రామాల మధ్యన నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ను మరియు బందిమడుగుల గ్రామంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసిపి పాలనలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు మారెళ్ళ బొందిమడుగుల గ్రామాల మధ్య ఉండే బ్రిడ్జి కూలిపోవడంతో ఈ గ్రామాల మధ్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులకు గురయ్యారు అన్నారు వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టలేదు అన్నారు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ సలహాదారుడు ప్రతాప్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మోహన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం రమేష్, తిరుపాల్ నాయుడు, బత్తిని దేవేంద్ర, నల్ల గుండ్ల రవి, తుగ్గలి వల్లే వెంకటేష్, బెస్త కృష్ణయ్య, ఎడవలి తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతరెడ్డి సంఘం ను జిల్లాలో బలోపేతానికి కృషి చేయాలి

దువ్వూరు మండలంలో పదవుల నియామకం

- రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

- జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి




**దువ్వూరు, డిసెంబరు 17 ( ప్రజా జ్యోతి )** అఖిలభారత రెడ్డి సంఘంను జిల్లా లో బలోపేతానికి కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా దువ్వూరు మండలం మూడిండ్ల పల్లె గ్రామానికి చెందిన మంచాల సుధాకర్ రెడ్డి ,అలాగే జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా మండలంలోని బల్లకివారిపల్లె గ్రామానికి చెందిన యనమల రవీంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నేలటూరు గ్రామానికి చెందిన పొలిమేర అమర్నాథ్ రెడ్డి లను నియమించిట్లు రాష్ట్ర, జిల్లా ల అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాజశేఖరరెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘములో ఆయా విభాగాల్లో పదవులు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. వీరి నాయకత్వంలో రెడ్డి యువత, మహిళలు ఐక్యంగా ముందుకెళ్లి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డి సమాజ ఐక్యమే తమ బలం అని, మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

దువ్వూరు లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించిన - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు, డిసెంబరు 17 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని స్థానిక తహసిల్దార్ సంజీవ రెడ్డి హెచ్చరించారు. దువ్వూరులోని జాతీయ రహదారి సమీపంలో స్థానిక వీఆర్వో ద్వారా దువ్వూరు గ్రామ రెవిన్యూ పొలం 371/4 సర్వే నెంబర్ లో 70 సెంట్లు ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఎవరైనా ఆక్రమణకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో మునిస్వామి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణం తారకరామ నగర్ కాలనీకి చెందిన లారీ డ్రైవర్ ఈ .ప్రసాదు (60) గుండెపోటుతో మృతి చెందాడు.ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్అధ్య క్ష,కార్యద ర్శులు, ఎవి. భాస్క ర్రెడ్డి, టి. శివరాం,సిఐటియు సీనియర్ నాయకులు పి. రామాంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు.బుధవారం తారకరామ నగర్ లోని మృతు ని స్వగృహం నందు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చా రు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రసాద్ మరణం బాధాకరమని వారి కుటుం బా నికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.మృతునికి భార్య విజయ కుమారి ఒక కుమా రుడు ఒక కుమార్తె ఉన్నట్లు వారు తెలిపారు.

## బద్వేల్ పట్టణంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ





**బద్వేల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** స్థానిక పట్టణంలో అర్బన్ సీఐ లింగప్ప ఆదేశాల మేరకు బుధవారం నాడు పట్టణంలో పలు ప్రధాన రహదారులలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ఎస్ఐ -2 జయ రాములు విస్త ృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు, లైసెన్స్ లేనివారికి వాహనాలు రికార్డు సర్లేని వాహనదారులకు జరిమానా విధించారు, గతం లో వేసిన చలానాలు పెండింగ్ ఉన్న వారిచే జరిమానా కట్టే విధంగా చర్యలు తీసుకున్నారు, వాహనదారులు ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలు పాటిస్తూ వాహనాలకు సంబంధించిన రికార్డును ఎప్పటికీ అప్పుడు సరి చూసుకుంటూ ఉండాల న్నారు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు, ఆటోలు నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడవద్దని , మద్యం సే వించి మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని తనిఖీలో వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మలబండలో నాన్ మల్బరీ పట్టు పైలట్ ప్రాజెక్టు ప్రారంభం



**గుడిబండ, (ప్రజాజ్యోతి) డిసెంబర్ 17 :** గుడిబండ: మండలం పరిధిలో జమ్మలబండ గ్రామ పంచాయతీ సమీపంలోని ప్రభుత్వ పట్టు క్షేత్రంలో ఈరోజు నాన్ మల్బరీ పట్టు పైలట్ ప్రాజెక్టు ప్రారంభమైంది. మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒడిశాలో సాగు చేస్తున్న టస్సర్, అర్జున, సోము, సొల్లు చెట్లను నాటారు. పరిశ్రమ శాఖ ఏ.డి. హనుమంత నాయక్ పర్యవేక్షణలో ఈ మొక్కలు నాటబడ్డాయి. ఈ చెట్లపై పెరిగే నాన్ మల్బరీ పట్టు పురుగుల ద్వారా రైతులు చెట్లపైనే పట్టు ఉత్పత్తి చేసుకునే విధంగా ప్రోత్సహించనున్నారు. ఈ మొక్కలు మూడు సంవత్సరాల తర్వాత పట్టు పురుగుల పెంపకానికి అనుకూలంగా మారతాయని అధి కారులు తెలిపారు. ఉపాధి హామీ నిధుల ద్వారా ఈ మొక్కల పెంపకం జరుగు తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ చైర్మన్ కుంచిటిగా వక్కలిగా లక్ష్మీనా రాయణ, పట్టుపరిశ్రమ జేడీ, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి, బీసీ సెల్ అధ్యక్షుడు బుదిలపల్లి జయప్ప, బంగి భగవాన్, శివకుమార్, పట్టు రైతులు, పట్టుపరిశ్రమ అధికారులు హాజరయ్యారు.

# చరిత్రలో మొదటిసారి గుడిబండ చెరువులో కృష్ణా జలాలు





**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 17 :** గుడిబండ :మండల చరిత్రలో మైలురాయిగా నిలిచే రోజు ఇది. మొట్టమొదటిసారిగా కృష్ణా నదీ జలాలు గుడిబండ చెరువును తాకాయి. ఈ మహత్తర ఘట్టాన్ని సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తికి గుడిబండ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిబండ మండల రైతులు, ప్రజలు, టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి కృష్ణా జలాలకు హారతి ఇచ్చి గంగపూజ నిర్వహించారు. అనంతరం ఆనందోత్సాహాలతో తమ హర్షాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో టీడీపీ గుడిబండ అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, క్లస్టర్ ఇంచార్జ్ చిత్రశేఖర్, లాయర్ శివకుమార్, షబ్బీర్, మాజీ ఎంపీటీసీలు రాజేంద్రప్ప, కిష్టప్ప, జనసేన మండల అధ్యక్షులు మంజునాథ్, గంగాధర్, జనార్ధన్, గిరీష్, నిరంజన్, శ్రీరమప్ప, పురుషోత్తమ చారి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ ఎన్ డిఫెన్స్ అకాడమీ నుంచి 23 మంది ఆర్మీ కి ఎంపిక..

### ఆర్మీకి ఎంపికైన వారిని అభినందించి, సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేనిలి

### దేశ సేవ కోసం పనిచేయడం చాలా గొప్ప విషయం..





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్ :18( ప్రజా జ్యోతి) :** దేశ సేవ కోసం పనిచేయాలన్న తపన, అంకితబావం మన యువతలో ఉండటం చాలా గొప్ప విషయమని ఇలాగే మన ప్రాంతంలో మరింత మంది యువత దేశ సేవకోసం ముందుకు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆకాంక్షించారు.. నేడు ప్రజావేదికలో నూతనంగా ఆర్మీ రిక్రూట్ మెంట్ నందు కళ్యాణదుర్గం ఒంటిమిద్దిలో ఉన్న ఎస్ ఎల్ ఎన్ డిఫెన్స్ అకాడమి నుంచే 23 మంది సెలెక్ట్ అవ్వడంతో వారు ఎమ్మెల్యే ని కలిశారు..ఒక్క ఈ డిఫెన్స్ అకాడమి నుంచి ఆర్మీకి నవీన్ కుమార్, పురందర్, ఆజయ్, ఫణికుమార్, జగన్, చందు, విజయ్, జనార్ధన్, చిన్న రాయుడు, రమేష్, శ్రీకాంత్, సింహాద్రి, హేమంత్, వంశీ, వెంకటేషులు, రాజశేఖర్, మల్లికార్జున, మహ్మద్ బాషా, రఘు నాయక్, విష్ణు తేజ నాయక్, బాలు, గణేష్ లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సన్మానించారు.. కళ్యాణదుర్గం నియోజవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని మనస్ఫూర్తిగా మిమ్ములను కోరుకుంటున్నాను. మీకు ఎల్లప్పుడూ నా నుంచి సహాయ, సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు.

# పొంగూరు నారాయణ గారు ఎమ్మెల్యే గా, మంత్రి గా రావడం నెల్లూరు సిటీ వాసుల అదృష్టం

– కిషోర్ గునుకులబిజనసేన

**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా మూడు కోట్ల రూపాయల తో నారాయణ హెల్త్ ఆన్ వీల్స్ తో పేదలకు ఉచితంగా వైద్య సేవలు వారి ఇంటి వద్దనే అందించటమే కాక ఉచితంగా మందులు పంపిణీ చేయటం ఆయనకే సాధ్యం రాష్ట్ర ప్రజల క్షేమం కోసం చక్కటి ఒరవడి తో సాగుతుంది కూటమి ప్రభుత్వం. నెల్లూరు సిటీ 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘం సెంటర్ బాలసుబ్రమణ్యం పార్కు వద్ద నారాయణ హెల్త్ హెల్త్ అండ్ వీల్స్ అనే కార్యక్రమం 16 డివిజన్ టిడిపి ఇన్చార్జ్ సాయి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి సతీమణి విజయలక్ష్మి ఇతర జనసైనికులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆ ఉచితంగా వైద్య సేవలు అందించాలని శుభసంకల్పంతో పొంగూరు నారాయణ గారు పేద ప్రజలు వద్ద కే హెల్త్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమం ద్వారా ఎక్స్ రే, స్కానింగ్,కంటి పరీక్షలు,రక్త పరీక్షలు అందుబాటులోకి తేవడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తెలుగు రాష్ట్రాల్లో ఇది ప్రథమం.మూడు కోట్ల రూపాయలు ఖర్చుతో వెనకాడకుండా పేదల కోసం వెచ్చించి సేవలందించడమే కాకుండా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటే మరుసటి రోజు వెహికల్ లో హాస్పిటల్ కి తీసుకెళ్లి సేవలందిస్తున్నారు. పేదలందరూ కూడా ఈ సదవ కాశాన్నిసద్వి కోవాల్సిందిగా తె లిపారు. విశిష్ట సేవలందిస్తూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవ న్ కళ్యాణ్ గారు,మంత్రి నారా యణ గారు,కూటమి నాయకు లు ప్రజలు అడిగినా, అడగ కుండా ఉన్న సమస్యలను తీరుస్తూ సంక్షేమం అభివ ృద్ధి సమపాలలో అందిస్తూ కూటమి ప్రభు త్వం విశేష ఆదరణ కలిగి ఉంది. కార్యక్రమంలో జనసేన జి ల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,టిడిపి పదహారో డివి జన్ ఇంచార్జ్ సాయి,నెల్లూరు ఎంఎ సి డైరెక్టర్ గునుకుల విజ యలక్ష్మి,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,16 డివిజన్ నాయకుడు నరసారి, పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, 49వ డివిజన్ నాయకులు హరి,కూటమి మద్దతు దారులు బా లాజీ,మధు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు కు ఘన సన్మానం

**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 17 :** ఆళ్లగడ్డ పట్టణం లోని జేపీసీ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్లడ్ డోనర్స్ టీమ్ అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు.. రుద్రవరం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.. కడపకు చెందిన ఖాన్ కా రీస్తా అనే ప్రముఖ స్వచ్ఛంద సంస్థ మహమ్మద్ హుస్సేన్ చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవలనే ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా మంగళవారం జేపీసీ కార్యాలయంలో జాయింట్ యాక్షన్ కమిటీ , ఆవాజ్ క మిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ హుస్సేన్ కు శాలువా కప్పి పూ లమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేపీసీ కన్వీనర్ బీరువాల భాష, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్ మాట్లాడుతూ చిన్న వయసులోనే మహ్మద్ హుస్సేన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీ యమన్నారు. దాదాపు 8 సంవత్సరాల నుంచి మహమ్మద్ హు స్సేన్ రక్త దానాలు చేస్తూ, చేయించడమే కాకుండా అనేకమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించారని కొని యాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రాణ దానంతో సమానమని కావున ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు ఇస్మాయిల్ బేగ్, ఖాద్రి, మసివుల్లా, జేపీసీ నాయకులు ఆటో షాషావలి తదితరులు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 17 :** మండల కేంద్రం రుద్రవరంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించిన బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమానికిలీగల్ అడ్వైజర్ సుదర్శన్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అవగాహన కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్ రషీద బేగం బాల్య వివాహాల గురించి వాటి వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగిన 1098 కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. ఎమ్మెన్ కేలు ముఖ్యమైన కన్వీనర్ గా ఉంటారు కాబట్టి ఖచ్చితంగా బాల్యవివాహాలు ఆపాలి అమ్మాయికి18 సంవత్సరాలు నిండిన తర్వాత అబ్బాయికి 21 సంవత్సరాల దాటేంత వరకు అబ్బాయికి పెళ్లి చేయరాదు అలా చేసిన ఎడల కఠినమైన శిక్ష మరియు జరిమానా ఉంటుందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం దెబ్బతింటుంది మానసిక బాధలు వస్తాయి కాబట్టి బాల్య వివాహాలు చేయడం నేరం మరియు ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈఅవగాహన కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేడంగిలో వైభవంగా జరిగిన లక్ష తమలపాకుల పూజ.


### భారీ ఎత్తున జరిగిన అన్న సమారాధన.



**పాలకొల్లు. కొత్త రామం. రిపోర్టర్.డిసెంబర్ 17.** పోడూరు మండలంలోని వేడంగి కెనాల్ రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద జరుగుతున్న 51 వార్షికోత్సవాలు గత ఎనిమిది రోజులుగా వైభవంగా జరిగాయి. వార్షిక ఉత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం ఆలయం వద్ద స్వామివారికి 15 మంది వేద పండితుల ఆధ్వర్యంలో భక్తులు కలిదిండి భాస్కరరాజు దంపతులు లక్ష తమలపాకుల పూజ జరిపారు. హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు యిను కొండ రంగారావు నేతృత్వంలో భక్తాంజనేయ స్వామి కమిటీ సభ్యు లు ఏర్పాట్లను పర్యవేక్షించారు భక్తులు స్థానిక మహిళలు స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సమారాధన జరిపారు.వేడంగి, వేడంగి పాలెం, మట్టపర్రు తదితర ప్రాంతాల భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నారు.

# రైల్వే లో లగేజ్ పై ఉన్న పరిమితులు ఏంటి?

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** రైల్వే లలో ప్రయాణికులు తమ వెంట తెచ్చే లగేజ్ లపై పరిమితులు ఉన్నాయా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. రైల్వే స్టేషన్లలో స్కానింగ్ కోసం తీసుకునే చర్యలపై ఆరా తీశారు. అనుమతించదగిన లగేజీని పెంచడానికి/తగ్గించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ప్రశ్నలకు కేంద్ర రైల్వే, సమాచార %ఉ% ప్రసారం మరియు ఎలక్ట్రానిక్స్ %ఉ% సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం, ప్రయాణీకుడు తనతో పాటు కంపార్ట్మెంట్ల లోపల సామాను తీసుకెళ్లడానికి తరగతి వారీగా గరిష్ట పరిమితిని నిర్దేశించారని అన్నారు. ప్రయాణీకులు ఉచిత భత్యం కంటే ఎక్కువ సామానును బుక్ చేసుకుని, గరిష్ట పరిమితి వరకు కంపార్ట్మెంట్లో తీసుకెళ్లడానికి అనుమతి ఉందన్నారు. లగేజీ రేటుకు 1.5 రెట్లు ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందని, 100 సెం.మీ.%ఇ%60 సెం.మీ.%ఇ%25 సెం.మీ. (పొడవు%ఇ%వెడల్పు%ఇ%ఎత్తు) బయటి కొలతలు కలిగిన ట్రంకులు, సూట్కేసులు మరియు పెట్టెలను ప్రయాణీకుల కంపార్ట్మెంట్లలో వ్యక్తిగత సామానుగా తీసుకెళ్లడానికి అనుమతి ఉందన్నారు. ట్రంకులు, సూట్కేసులు, పెట్టెలు ఏదైనా కొలతలను మించి ఉంటే, వాటిని ప్రయాణీకుల కంపార్ట్మెంట్లలో కాకుండా బ్రేక్వాన్ (%వాా=%లు)/పార్సెల్ వ్యాన్లలో బుక్ చేసుకుని తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. వ్యాపార వస్తువులను బుకింగ్ చేయడానికి మరియు కంపార్ట్మెంట్లో తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వేలలో నేరాల నివారణ, గుర్తింపు, నమోదు మరియు దర్యాప్తు మరియు శాంతిభద్రతలను నిర్వహించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటాయని, , అవి ప్రభుత్వ రైల్వే పోలీసు (%+రా%)/జిల్లా పోలీస్ వంటి చట్ట అమలు సంస్థల ద్వారా నిర్వహిస్తాయన్నారు. అయితే, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (%ాఖీ%) ప్రయాణీకుల ప్రాంతం మరియు ప్రయాణీకులకు మెరుగైన రక్షణ మరియు భద్రతను అందించడానికి మరియు దానికి సంబంధించిన విషయాలకు %+రా%/జిల్లా పోలీసుల ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని తెలిపారు. హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ (%ఎవీఐ%) సహాయంతో %ాఖీ% సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, లోహ, నిషేధిత వస్తువులను గుర్తించడానికి వీలుగా స్టేషన్ల ఎంట్రీ %ఉ% ఎగ్జిట్ గేట్ల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (%ఱఖీవీఱ%)లను ఏర్పాటు చేస్తారన్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రయాణీకుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారని, అసాధారణ సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రభుత్వ రైల్వే పోలీసులు (%+రా%), స్థానిక పోలీసులతో తనిఖీలు చేస్తారని చెప్పారు. నిషేధిత వస్తువులను తీసుకెళ్లకూడదని ప్రయాణీకులకు అవగాహన కల్పించడానికి, గమనంలో లేని ఏదైనా లగేజీని %ాఖీ/+రా%కి నివేదించడానికి పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మరియు విజువల్ డిస్ప్లే ద్వారా ప్రకటనలు చేయబడతాయని తెలిపారు.

# ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశం



**దువ్వూరు, డిసెంబరు17 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయం సభా భవనంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అడిగిన వారికి కనిపించడమే కాకుండా అవసరమైన వారికి సోక్ పిట్లు,కంపోస్ట్ పిట్లు, ఫామ్ పాండ్స్ గుర్తింపు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ ఇందిరా ప్రియంక మరియు సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# "జిల్లాల పునర్విభజనపై ప్రజల మండిపాటు"- కాకాణి

**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి ):**నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాల పునర్విభజనలో కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి గారిని కోరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుకలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లా నుండి విడగొట్టడంపై కాకాణి మండిపాటు.పార్టీ ఆదేశాలమేరకు వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారితో కలిసి కార్యాచరణ రూపొందిస్తామన్న కాకాణి.

- అసమర్థుడు అధికారంలో ఉంటే, ఫలితాలు ఏవిధంగా ఉంటాయి అన్నదానికి, చంద్రబాబు జిల్లాల పునర్విభజన నిర?యాలు ఉదాహరణగా నిలుస్తున్నాయి.
- చంద్రబాబు లేని సమస్యలను స ృష్టించి, ప్రజల మనోభావాలకు భిన్నంగా ప్రవర్తిస్తుండడంతో, ప్రజలు రోడ్డెక్కి పోరాటాలు, నిరసనలు తెలియజేస్తున్నారు.
- ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో చేరుస్తానని చంద్రబాబు, లోకేషులు గూడూరు ప్రజలకు హామీ ఇచ్చారు.- చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా, నెల్లూరు జిల్లాలో అంతరాగేంగా ఉన్న కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చడం దారుణం.
- చంద్రబాబు దుర్మార్గపు నిర?యాలు, భావితరాలకు శాపాలుగా మారుతున్నాయి.
- కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చడం వల్ల, అక్కడి ప్రజలు తమ అస్థిత్వాన్ని కోల్పోతారు.
- జిల్లా కేంద్రానికి 150 కిలోమీటర్లు వెళ్లాలంటే, ఆ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతాయి.
- రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలు నెల్లూరు జిల్లా రైతాంగంతో సాగునీరు, రెవిన్యూ పరమైన విషయాలతో అనుబంధ సంబంధాలను ముడివేసుకొని ఉన్నారు.
- జగన్మోహన్ రెడ్డి గారు స్థానిక ప్రజల సమస్యలు చెప్పుకునేందుకు ప్రజాప్రతినిధులకు స్వేఛ్ఛ, స్వాతంత్ర్యాన్ని ఇచ్చారు.
- జిల్లాల పునర్విభజనలో స్థానిక ప్రజల సమస్యలను ఆనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ద ృష్టికి తీసుకొని వెళ్లితే, సానుకూలంగా స్పందించి, మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగించారు.



- కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలు నెల్లూరు జిల్లా నుండి విడిపోతే సర్వేపల్లి రైతులకు సాగునీటి కష్టాలు తప్పవు.
- సర్వేపల్లి నియోజకవర్గానికి భౌగోళికపరంగా కలువాయి, రాపూరు, సైదాపురం నెల్లూరు జిల్లాతోనే కలిసి ఉండటం చాలా అవసరం.
- నోరు మెదపకూడదని నియంతలా చంద్రబాబు ఆదేశాలు జారీ చేయడంతో, జిల్లా ప్రజలకు అన్యాయం జరుగుతున్నా, జిల్లాకు చెందిన తెలుగుదేశం నాయకులు నోరు విప్పడం లేదు.
- సోమిరెడ్డి మాత్రం ప్రతిపక్ష నాయకుడి లాగా లేఖలు రాసి, మభ్య పెట్టాలని ప్రయత్నిస్తున్నాడు.
- అధికార పార్టీలో ఉన్న సోమిరెడ్డి చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి ఒప్పించే ప్రయత్నం చేయడం లేదు.
- చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతంతో నెల్లూరు జిల్లా ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నాడు.
- పార్టీలకతీతంగా కూటమి పార్టీలో భాగస్వాములైన పార్టీలు కూడా చంద్రబాబు నిర?యాన్ని తప్పుబట్టుతున్నారు.
- ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా, చంద్రబాబు నిర?యాలు తీసుకుంటున్నాడు.
- చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదు.
- కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో చేర్చిన విధంగా, చంద్రబాబు గూడూరు ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడాలి.
- స్థానిక అధికార పార్టీ నాయకులు రాజకీయ ప్రయోజనాలను విడిచి, జిల్లా ప్రజల ప్రయోజనాల కోసం చంద్రబాబు వద్ద తమ గళం వినిపించాలని కోరుతున్నాం.
- అందరితో ఆత్మీయ సంబంధాలు కలిగిన రాపూరు, సైదాపురం, కలువాయి ప్రాంతాలను వదులుకోవడం, తమ ఆస్తిని కోల్పోయిన భావన కలుగుతుంది.
- చంద్రబాబు నియంత ృత్వ పోకడలను వీడి, గూడూరు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడంతో పాటు, నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను నెల్లూరు జిల్లాలోనే కొనసాగేలా చర్యలు చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను.

# చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తోపుడు బండ్లు అందచేసి నిరు పేదలకు స్వయం ఉపాధి కల్పన.
- చిన్న పెట్టుబడితో జీవనోపాధి పొందే చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు గొప్ప అవకాశం.
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు క ృతజ్ఞతలు తెలిపిన తోపుడు బండ్ల లబ్ధి దారులు.
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):-** పండ్లు, కూరగాయలు లాంటి చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం సాగించే నిరు పేదలు తోపుడు బండ్లతో స్వయం ఉపాధి పొందవచ్చున్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె 5 మంది చిరు వ్యాపారస్థులకు ఆమె తోపుడు బండ్ల పంపిణీ చేశారు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు, బుచ్చి, కోవూరు మండలాలలో ఒక్కొక్కరికి ఇందుకూరు పేట మండలం ముదివర్తిలో ఇద్దరు లబ్ధి దారులకు కలిపి మొత్తం 5 మందికి ఆమె తోపుడు బండ్లు అందచేశారు. నిరు పేదలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడేలా స్వయం ఉపాధి:కల్పించడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. ఎవరి దగ్గరో పని చేసే అవసరం లేకుండా చిన్న పెట్టుబడితో ఆత్మాభిమానంతో బతికేందుకు ఇదొక గొప్ప అవకాశమన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ చిరు సహాయం తోపుడు బండ్లు అందుకున్న నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. అనంతరం తోపుడు బండ్లు అందుకున్న చిరు వ్యాపారులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గార్లకు క ృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, రాష్ట MSME డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చి పట్టణ కౌన్సిలర్ లక్ష్మి కాంతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కరకట్ట మల్లికార్జున, బత్తల రమేష్. బండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొండ బిట్రగుంట సమీపంలో జాతీయ రహదారిపై అండర్ పాస్ ఏర్పాటు చేయండి.

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- చిన్న తిరుమలగా కొండ బిట్రగుంట ఆలయం ప్రసిద్ధి చెందింది
- ఆలయానికి నిత్యం భక్తులు వస్తుంటారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఈ సంఖ్య అధికం
- ఈ ముంగమూరు తోటలు ప్రాంతంలో నిత్యం రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి
- కొండ బిట్రగుంటకు వెళ్ళే ముంగమూరు తోటలు ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించండి
- భక్తుల రక్షణకు సరైన భద్రతా చర్యలు చేపట్టండి
- కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి



**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజాజ్యోతి):**నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కొండ బిట్రగుంట ఆలయానికి వస్తున్న భక్తుల రక్షణార్థం జాతీయ రహదారిపై కొండ బిట్రగుంట సమీపంలోని ముంగమూరు తోటలు సెంటర్ వద్ద వెహికల్ పాస్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర జాతీయ రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారికి విన్నవించారు. అలాగే ఈ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన ఆయన ఇక్కడ తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. బోగోలు మండలంలో జాతీయ రహదారి-16 నుండి 5 కి.మీ దూరంలో, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం అనే ప్రసిద్ధ ఆలయం ఉందన్నారు. ఈ ఆలయానికి తమిళనాడు రాష్ట్రం, నెల్లూరు, అల్లూరు, కావలి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారని, దాంతో ఇది మరో తిరుమల గా ప్రసిద్ధి చెందిందన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతిరోజూ సుమారు 20,000 మంది భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారనీ తెలిపారు. భక్తులు ఆలయానికి వెళ్లడానికి %చీఎ%-16 నుండి కొండ బిట్రగుంట బ్రాంచ్ రోడ్డుకు మళ్ళించారని, ఈ జంక్షన్‌ను ముంగమూరు తోటలు సెంటర్ గా పిలుస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం ముంగమూరు తోటల సెంటర్ వద్ద ఉన్న జంక్షన్ ప్రధాన ట్రాఫిక్ పాయింట్‌గా మారిందని, దీంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ జంక్షన్‌లో భారీ ట్రాఫిక్ ద ృష్ట్యా, కొండ బిట్రగుంట బ్రాచ్ రోడ్డులోకి ప్రవేశించడానికి జాతీయ రహదారికి అవతలి వైపు దాటేటప్పుడు తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయనీ, కొన్ని సంవత్సరాల్లో దాదాపు 500 కి పైగా ప్రమాదాలు జరిగాయనీ, పేర్కొన్నారు. దాంతో ప్రజలు/భక్తులు ప్రాణాలు కోల్పోయారని, చాలా మందికి తీవ్రగాయాలు అయ్యాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని బోగోలు మండలం, %చీఎ%-16లోని ముంగమూరు తోటల సెంటర్ జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ (%ూ=%) వెహికల్ అండర్ పాస్ (%ఎఖూ%) నిర్మాణానికి ఆమోదం తెలియజేయాలని అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# తుగ్గలి లో సిఐటియు జెండా ఆవిష్కరించిన

సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ,

సిఐటియు మండల కార్యదర్శి శ్రీ రాములు,




**తుగ్గలి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ సమీపాన సిఐటియు జెండా ఆవిష్కరణ నను సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభలు మన రాష్ట్రంలో జరగడం అనేది ఎంతో శుభప్రదం అన్నారు అక్కడ విశాఖపట్నంలో స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటుపరం చేయబోతున్నందుకు విశాఖలో కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు మరియు మహాసభలో కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కొన్ని నిర్ణయాలు చేసి తీర్మానం చేస్తారని భారతదేశంలో ఎప్పుడు లేనంత పరిస్థితులు కార్మిక వర్గం ఎదుర్కొంటుందని అన్నారు 130 సంవత్సరాల క్రితం సాధించుకున్న హక్కులు కూడా నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం హరించి వేస్తుందని తెలిపారు మహాసభల్లో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని అనేక రంగాల్లో ఉన్న సమస్యల పైన చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తీర్మానాలు అమలు కొరకు భవిష్యత్తులో మనమందరం కూడా కృషి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రంగరాజు, ఈశ్వరప్ప, దేవదాసు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సర్వేతో అన్ని పథకాలు, మండల ప్రజలందరూ సహకరించండి

నేటి నుంచి మండలంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభం

- ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు, డిసెంబరు 17 ( ప్రజా జ్యోతి) :** దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవనంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అవగాహన కార్యక్రమం సచివాలయం సిబ్బంది తో కలిసి బుధవారం ఎంపీడీఓ సుబ్బారెడ్డి సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరొక కుటుంబ సర్వే ను ప్రారంభించింది యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమగ్ర వివరాలను సేకరించడానికి శ్రీకారం చుట్టిందని, మండల ప్రజలందరు ఈ సర్వే కి సహకరించాలని ఎంపీడీఓ తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమైన ఈ సర్వే జనవరి 12వ తేదీవరకు దాదాపు నెలరోజుల పాటు కొనసాగుతుంది. ఈ సర్వేలో భాగంగా సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తి వివరాలను సేకరించి ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జివిస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీఓ రమణా రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ హరిక ృష? మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తుగ్గలి ఎస్సైగా పి,నరేష్ బాధ్యతలు స్వీకరణ



**తుగ్గలి డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి ఎస్ఐగా పి నరేష్ బుధవారం తుగ్గలి పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన బాల నరసింహులు కర్నూలు కి బదిలీ అయ్యారు దేవనకొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన పి, నరేష్ తుగ్గలి ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పి, నరేష్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు. ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# సి కె దిన్నెలో ఘనంగా సైన్స్ ఫెయిర్ - 33 ప్రదర్శనలు, ఉత్తమ ప్రాజెక్టుల ఎంపిక



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 17 :** చింతకొమ్మదిన్నె మండలంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూల్‌లకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి-1 కె.వి. సుబ్బరాయుడు, మండల విద్యాశాఖ అధికారి-2 రమాదేవి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. శోభారాణి ప్రారంభించారు.ఈ సైన్స్ ఫెయిర్‌లో మండల వ్యాప్తంగా దాదాపు 33 శాస్త్రీయ ప్రదర్శనలు ప్రదర్శించగా, వాటిలో నుంచి అత్యుత్తమ ప్రదర్శనలను న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారు. గ్రూప్ ఎగ్జిబిట్ విభాగంలో ఏడు థీమ్స్‌కు గాను 7 పాఠశాలల ప్రదర్శనలు ఎంపికయ్యాయి.

వ్యక్తిగత విభాగంలో ఎన్విరాన్మెంటల్ సైన్స్ లో కే. గిరీష్ (9వ తరగతి), అంగడి వీధి (తెలుగు మాధ్యమం) ఎంపికయ్యారు.

టీచర్ విభాగంలో..కంప్యూటర్ సైన్స్ (ఎ ఐ ) లో ఏ. శ్రీదేవి, స్కూల్ అసిస్టెంట్, జీవశాస్త్ర ఉపాధ్యాయిని, ఎస్ వి ఎచ్ ఎస్ బయనపల్లె ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు డిసెంబర్ 20న కమలాపురంలో నిర్వహించనున్న డివిజనల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

## 14 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం.

### మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్.



**ముత్తుకూరు, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో 14 కంపెనీలు ముత్తుకూరు మండల కేంద్రంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ బుధవారం తెలిపారు. మత్స్య కళాశాల వేదికగా జరిగే ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఉద్యోగాలు పొందాలని ఆయన కోరారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

## మణికంఠ స్వామి సన్నిధానంలో....... వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలంటూ పూజలు.

### బండ్లపాలెం, దమ్మాయిపాలెం యూత్.



**ముత్తుకూరు ,డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి)** కేరళ రాష్ట్రంలోని శబరిమలై క్షేత్రంలో మణికంఠ స్వామి సన్నిధానం నందు ముత్తుకూరు మండలంలోని బండ్ల పాలెం, దమ్మా యిపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్( 20 మంది అయ్యప్ప భక్తుల బృందం) రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం గురించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాముల శ్రీనివాసులు తెలియజేశారు. మళ్లీ మా అన్న ముఖ్యమంత్రి కావాలంటూ మనస్ఫూర్తిగా దీవించు స్వామి అంటూ వేడుకున్నారు. తమ మొక్కు తీర్చాలంటూ శబరి యాత్ర చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి , శాసన మండలి సభ్యులు, నెల్లూరు సిటీ నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ అన్ని శాసనసభ స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రార్థించినట్లు ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాముల తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు బండ్ల పెంచలయ్య( వల్లూరు గ్రామ సచివాలయం మాజీ కన్వీనర్) అన్నపల్లి వాసు, బండ్ల వెంకయ్య, ఈదురు వినయ్ ,పోలూరు అజయ్, నర్రా ఏడుకొండలు, కోవూరు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫించనర్స్ డే




**డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** : జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక తాలూకా ఆఫీస్ ప్రాంగణం నందు ప్రొద్దుటూరు పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న పెన్షనర్స్ దంపతులకు విశిష్ట అతిధులచే ఘనముగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ రాజాగాపాల్, అసోషియేషన్ ప్రెసిడెంట్ దస్తగిరిరెడ్డి, సెక్రెటరీ వెంకటయ్య యాదవ్, ప్రొద్దుటూరు ఎన్జీవో ప్రెసిడెంట్ రామసుబ్బయ్య, తహశీల్దార్ గంగయ్య, ప్రొద్దుటూరు సబ్ ట్రెజరీ అధికారి తిరుపతి స్వామి, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పాలగిరి బసివిరెడ్డి, ప్రొద్దుటూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ వంకదార కళావతి, ప్రొద్దుటూరు ఎన్జీవో సెక్రెటరి ఇ. ప్రమీల, ట్రెజరర్ సి. సదాశివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యంగా శక్తి బృందాల విస్తృత అవగాహన కార్యక్రమాలు




**బాపట్ల డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించి, మహిళలు-చిన్నారుల భద్రతపై నమ్మకం కల్పించడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి బృందాలు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు, పాఠశాలల్లో శక్తి బృందాలు విద్యార్థులతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి, ముఖ్యమైన భద్రతా అంశాలపై అవగాహన కల్పించాయి. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగ విధానం, దాని ద్వారా పొందగల సహాయం, పోక్సో చట్టం ప్రాముఖ్యత, మహిళలు-చిన్నారులపై జరిగే నేరాల నివారణపై విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్ అంశాలను ఉదాహరణలతో వివరిస్తూ, అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితులను తెలియజేశారు. అలాగే బాల్య వివాహాల వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యలు, డ్రగ్స్ వినియోగం కారణంగా కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలపై కూడా అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, చైల్డ్‌లైన్ 1098, గృహ హింస హెల్ప్‌లైన్ 181, మహిళా వేధింపులకు 1091, సైబర్ నేరాలకు 1930 నంబర్లను వెంటనే సంప్రదించాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని శక్తి బృందాలు సూచించాయి.ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరిగి, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసు శాఖ సహాయాన్ని పొందే ధైర్యం పెరుగుతుందని శక్తి బృందాల సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, శక్తి బృందాల సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు - బిక్ష కాదు

### మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి




**బద్వేల్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జాతీయ పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షన్ల కోసం సంవత్సరాల తరబడి పోరాడిన స్వర్గీయ డీఎస్. నకరాను కృతజ్ఞతతో స్మరించుకోవడానికి పెన్షనర్స్ డే నిర్వహించుకుంటామని రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు అని ఎవరి దయాదాక్షిణ్యాల మీద వచ్చే బిక్ష కాదన్నారు. జాతీయ పెన్షన్ డే సందర్భంగా బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రామ్మూర్తి మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే హక్కు గా భావించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు, ఎన్జీవో అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ 1982 సంవత్సరంలో పెన్షన్ వచ్చే దానికి డిఎస్ నకర గారు సుప్రీం కోర్టులో పోరాడి న్యాయమూర్తులైన చంద్ర చూడు ఆధ్వర్యంలో పెన్షన్ పొందేందుకు కృషి చేయడం ప్రతి ఒక్క పెన్షన్ దారుడు రుణపడి ఉన్నారని అన్నారు అప్పటినుండి పెన్షన్ అనేది హక్కుగా భావిస్తున్నారని అన్నారు, బద్వేల్ యూనిట్ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి మాట్లా డుతూ పెన్షనర్స్ డే సందర్భంగా మనమందరం డిఎస్ నక రాగారిని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్య క్రమంలో బద్వేల్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకా ంత్ రెడ్డి ఉప ఖజానా అధికారి రామకృష్ణయ్య బద్వేల్ పెన్షన్ అసోసియేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీందర్ నాథ్ అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య గౌరవ సలహాదారు గడిపొల్లం రాజు ధనుంజయ ఉపాధ్యక్షులుఆనందరావు ముల్లపాటి పిచ్చయ్య రామసుబ్బయ్య శ్రీరాములు రాఘవరెడ్డి లక్ష్మి నరసయ్య చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శంగా ఏపీసీ శైలజ

### కృతజ్ఞతలు తెలిపిన గోవిందు సెల్ఫ్ డిఫెన్స్ కోచ్..



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..**బాలికల ఆత్మరక్షణకు బలమైన బాట - ఏపీసీ శైలజ మేడం సేవలు అభినందనీయంసెల్ఫ్ డిఫెన్స్ రంగంలో యువతకు ఆదర్శంగా నిలుస్తూ, మహిళల భద్రతకు అపద్బాంధవులుగా సేవలందిస్తున్న ఏపీసీ శైలజ మేడం గారికి గోవిందు సెల్ఫ్ డిఫెన్స్ కోచ్ కృతజ్ఞతలు తెలిపారు...అనంతపురం జిల్లా వ్యాప్తంగా బండి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు ఆత్మరక్షణపై విస్తృత స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రతి సంవత్సరం వందలాది సెల్ఫ్ డిఫెన్స్ కోచ్‌లకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 57,900 మంది బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ అందిస్తున్నారు.బాలికల భద్రత, ఆత్మవిశ్వాసం మరియు ఆత్మధైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా, భవిష్యత్తులో ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా ముందస్తు రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని ఏపీసీ శైలజ మేడం గారు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. శైలజ మేడం గారి ఆశీర్వాదమే బాలికలకు ఆత్మరక్షణగా నిలుస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం గౌరవనీయులు నారా లోకేష్ గారి ఆశీస్సులతో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడం, బాలికలు ధైర్యంగా ముందడుగు వేయడం, అలాగే విద్యా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా అందించే సర్టిఫికెట్లు వారి భవిష్యత్తుకు దోహదపడటం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు.ఈ అనంత ఆత్మరక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అనంతపురం జిల్లాలోని అన్ని సెల్ఫ్ డిఫెన్స్ కోచ్‌లు క్రమశిక్షణతో పాల్గొని తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రతి కోచ్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, జిల్లా కోఆర్డినేటర్‌కు ఈ కార్యక్రమంపై సమిష్టి బాధ్యత ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీడీఓ కవిత మేడం గారు, నారాయణస్వామి గారు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మురళి గారు, చారి గారు తదితర సెల్ఫ్ డిఫెన్స్ కోచ్‌లు పాల్గొన్నారు...

## వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి వాక్యాలను ఖండించిన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్



**నందవరం డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంయైన నందవరంలోని బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతు నిన్నటిరోజు అదోని జిల్లా సాదన కమిటి చేస్తున్న రిలేనిరాహారదీక్షకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన ఎమ్మిగనూరు అసెంబ్లి వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి గారు బిజెపి పార్టీ మరియు కూటమి ప్రభుత్వం గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. అదోని జిల్లా ఏర్పాటుకోసం గతంలో అసెంబ్లీలో గళం విప్పినది ప్రస్తుతం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న జేఏసీ కి పూర్తి మద్దతు తెలిపింది స్థానిక బిజెపి ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి అలాగే మా నాయకుడైనటువంటి బిజెపి జిల్లా అద్యక్షులు రామకృష్ణ, ఎమ్మిగనూరులో రిలేనిరాహారదీక్షచేస్తున్న అదోని జిల్లా సాధనకమిటీకి కూడా పూర్తిగా మద్దతు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ ఎమ్మిగనూరు అసెంబ్లీ బిజెపి పార్టి నాయకులు.ఈ విషయం తెలియకుండా రాజారెడ్డి తొందరపడి బిజెపి పార్టి గురించి మాట్లాడటం అలాగే కూటమి ప్రభుత్వం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని మాట్లాడటం హస్యాస్పదం. మా బిజెపి పార్టి గురించి మీ అధినాయకులు అయినంటువంటి వైసిపి పార్టీ వ్యవస్థాపకులు జగన్మోహన్ రెడ్డి కూడా పల్లెత్తు మాట మాట్లాడరు. మీరు కొత్తగా రాజకీయంలో వచ్చారు కాబట్టి మీకు బిజెపి పార్టి గురించి సరైన అవగాహన లేదు కాబట్టే మీరు అనవసరమైన నిందలు వేస్తున్నారు,అలాగే ఎప్పటికయినా అదోని జిల్లాగా ఎర్పాటు చేసేది అందుకు కృషిచేసేది కూడా కూటమి ప్రభుత్వమే అని మీరు తెలుసుకొంటే మంచిది.ఇదే వైసిపి ప్రభుత్వం గతంలో అదికారంలో ఉన్నప్పుడు అదోని జిల్లాగా ఎర్పాటు చేయాలనే ఆలోచన అప్పుడు మీ జగన్మోహన్ రెడ్డికి కలగలేదా? అంధ్రప్రదేశ్ ప్రజల సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ అయినటువంటి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో తీసుకెళ్లడం చూస్తూంటే ఓర్చుకోలేక ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నది మీరు మీ వైసిపి పార్టి కాదా? అదోని జిల్లా సాధన కోసం మేముకూడా మద్దతు తెలుపుచున్నామని అదోని డివిజన్ ప్రాంతవాసులమీద సవతిప్రేమ చూపిస్తే ప్రజలు మీ వైసిపి పార్టిని ఎప్పటికి నమ్మరు రాజారెడ్డి మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి గతంలో ఒక్కసారి మా పార్టిని గెలిపించండి అని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేతికి వచ్చిన తరువాత ఒక్క అభివృద్ధి కూడా రాష్ట్రంలో చేసిన దాఖలాలు లేవండి,ఒక్కటిమాత్రం తెలుసుకొండి అదోని జిల్లాగా ఏర్పాటు చెయ్యడానికి బిజెపి, టిడిపి మరియు జనసేన పార్టీలు కలసి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని గుర్తుపెట్టుకొండి అని అన్నారు.

## ఘనంగా జాతీయ పెన్షన్ దార్ల దినోత్సవం

### - ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వర రావు

### - విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా : ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్




**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**రణస్థలం మండల పరిధిలో ఎస్.టి.ఓ ఆఫీస్ దగ్గర ట్వింకిల్ హై స్కూల్ వద్ద జాతీయ పెన్షనర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమన్నారు. విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామన్నారు.అనంతరం పెన్షన్ దారులు ఎదుర్కుంటున్న ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ , కార్యదర్శి మాడుగుల రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు,పిసిని జగన్నాథం , డి.జి. ఎం ఆనంద రావు పాల్గొన్నారు.

## రైతు సదస్సు -వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం విజయవంతం




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 17 :** ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ విశ్వవిద్యాలయానికి చెందిన గ్రామ విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు %-% వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంయుక్త వ్యవసాయ సంచాలకులు సి.బి. చంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సి.బి. చంద్రనాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యార్థి దశలోనే వ్యవసాయం మరియు అనుబంధ శాఖలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడంతో పాటు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు మాత్రమే వినియోగించాలని తెలిపారు.కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. అంకయ్య కుమార్, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కే. కృష్ణప్రియ, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగు విధానాలు, తెగుళ్లు, పురుగుల నియంత్రణ, మందుల సరైన వినియోగంపై వారు విపులంగా వివరించారు.తిరుపతి, మహానంది, ఉదయగిరి వ్యవసాయ కళాశాలల నుంచి వచ్చిన అసోసియేట్ డీన్లు మాట్లాడుతూ, విద్యార్థులు%-%రైతులు కలిసి అనుభవాలను పంచుకుంటూ మంచి దిగుబడులు సాధించే దిశగా ముందుకెళ్లాలని సూచించారు. అలాగే సూక్ష్మ సేద్యం, డ్రోన్ స్ప్రేయింగ్ వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అమలు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.మండల అధ్యక్షుడు గంధం మోహన్ మాట్లాడుతూ, రైతు సదస్సు %-% వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ విశ్వవిద్యాలయ విద్యార్థుల కృషిని ప్రశంసించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వావిలపల్లి ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ లో మరమ్మత్తు పనులకు శంకుస్థాపన



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం రాపాక గ్రామ పంచాయతీ లో వావిలపల్లి పేట వద్ద ఏపి మోడల్ స్కూల్ హాస్టల్ మరమ్మతు పనులు చేపట్టారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు సర్వ శిక్షా అభియాన్ నుండి 15 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం నాడు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు,ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు ,కూటమి నాయకులు, కార్యకర్తలు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీ: ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:( డిసెంబర్ 17, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మరింత వేగంగా అంగన్వాడీ సేవలను అందించడానికి ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 292 మంది ఐసీడీఎస్ సిబ్బందికి రూ.36.50 లక్షల విలువైన 5జి స్మార్ట్ ఫోన్లను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... ఐసీడీఎస్ సిబ్బందికి 5జి మొబైల్ ఫోన్లను ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. సేవల్లో వేగం, పారదర్శకత కోసం అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేందుకు డిజిటల్ వ్యవస్థ వినియోగం కీలకమన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్లు





సరిగ్గా పనిచేయలేదన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం 5జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించినట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. అలాగే తల్లిండ్రులు తమ చిన్నారులను నమ్మకం, ధైర్యం, విశ్వాసంతో అంగన్వాడీలకు పంపిస్తున్నారన్నారు. చిన్నారులను సమర్ధవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందన్నారు. అంగన్వాడీ వర్కర్లకు రూ.11,500 వరకు వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందన్నారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మార్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు.అలాగే అంగన్వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పొలంపిలుస్తోంది- గుడికల్ గ్రామంలో ఆలుగడ్డ వేసిన గోరంట్ల రైతు పంటను పరిశీలించిన ఏవో శివశంకర్



**ఎమ్మిగనూరు డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)** :పొలం పిలుస్తోంది కార్యక్రమం గుడికల్ మరియు కలుగొట్ల రైతు సేవ కేంద్రంలోను సందర్శించిన వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, ఏవో శివశంకర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడికల్ గ్రామంలో గోరంట్ల అనే రైతు ఆలుగడ్డ వేసిన పొలాన్ని సందర్శించి ఆ రైతు అనుభవాలను తీసుకోవడమైనది రైతు చెప్పిన విధంగా దాదాపుగా ఒక ఎకరాకు 4 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుంది. దాదాపుగా 80 నుంచి 100 క్వింటాల్లో పంట పరిపత్వానికి వచ్చినప్పుడు దిగుబడి వస్తుంది మనము ఒక కిలో 10 రూపాయలు ఉంటే క్వింటాలు 1000 రూపాయలు అనగా 1 లక్ష రూపాయలు వస్తుంది. 40000/- ఖర్చులుపోను ఒక ఎకరాకు 60000/- రూపాయలు వస్తుంది.అలాగే ఈ రబీ సీజన్లో మినుముల పంట సాగు చేశారు. ఈ పంటకు నల్ల జీడ ఆశించడం గమనించడమైనది. దీనివల్ల ఆకులు కుచించుకొనిపోయి చిన్నవిగా మారిపోతాయి. ఈ నల్ల జీడ నివారణకు ప్రొఫినోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని, అలాగే ఈ మందు ద్రావణంలో 0.5 మిల్లీ లీటర్లు జిగురు ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. అలాగే తెల్ల దోమ వల్ల ఆకుముడుత గమనించడమైనది. ఈ ఆకు ముడుత నివారణకు డైఫిన్ థు రియాన్ 1.5 గ్రాములు ఒక లీటర్ ని కలుపుకొని పిచికారి చేసుకోవాలి. అలాగే గూడు మరియు తెల్ల దోమ నివారణకు డైఫిన్ థురియాన్ మరియు బైఫెన్ థురియాన్ 1.25 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలిని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరసింహులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న చిరకాల కోరిక

## వేడంగిపాలెం పంచాయితీ ఏర్పాటుపై గ్రామసభ

## గ్రామ ప్రజల ఏకగ్రీవం తీర్మానం

**పోడూరు ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 17:** కూటమి ప్రభుత్వం పంచాయితీ ఏర్పాట్లు వైబ్రికేషన్ జిఓ ఏర్పాటుతో పోడూరు మండలం వేడంగిపాలెం ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల కోరిక నెరవేరనుంది. జీవో ఆధారంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు వేడంగి పాలెం ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుపై అర్జీ సమర్పించగా ఆయన పంచాయతీ ఏర్పాటుకు సత్వరం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి సిఫారసు మేరకు ఎంపీడీవో మంగాకుమారి ఆదేశానుసారం పోడూరు మండలం వేడంగి గ్రామపంచాయతీ నుండి వేడంగిపాలెం ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు పై గ్రామసర్పంచి పద్మ పార్వతీ శారద అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. వేడంగి పం చాయతీ నుంచి వేడంగిపాలెం ప్రత్యేక పంచాయతీ ఏర్పా టు చేయాలన్న గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సిఫారసు మేరకు పోడూరు ఎంపీడీవో మంగా కుమారి ఆదేశానుసారం వేడంగిలో ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభకు వేడంగి వేడంగిపాలెం ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ ప్రజలంతా ముక్తకంఠంతో వేడంగి నుంచి వేడంగిపాలెం ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేసేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ గ్రామసభ ప్రజల తీర్మానం మేరకు వేడంగి పంచాయతీ పాలకవర్గం సభ్యుల ప్రత్యేక సమావేశం ఈనెల 20వ తేదీన నిర్వహించేందుకు ఎజెండా సిద్ధం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు. గ్రామసభలో ప్రజలు ఆమోదించిన తీర్మానం, పంచాయతీ పాలకవర్గం ఆమోద తీర్మానం పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి అధికా రికి సమర్పిస్తామని ఆమె తెలిపారు. 16 గ్రామాలున్న పోడూరు మండలంలో 17వ గ్రామపంచాయతీ గా వేడంగిపాలెం ఏరా ్టు కానుంది. ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు ప్రజల ఆకాంక్ష మేరకు సిఫారసు చేసినందుకు మంత్రి ని మ్మల రామానాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నరసింహా రావు, దొరబాబు, పంచాయతీ కార్యదర్శి శ్యామల, నాయ కులు కె ఎస్ ఎన్ రాజు, కొండేటి సుభాష్ చంద్రబోస్, విను కొండ



రంగారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోటి మధుసూ దన్ రావు, కుక్కల మునీంద్ర రావు,వేడంగి టిడిపి అధ్యక్షుడు బాలం పురుషోత్తముడు, వేడంగిపాలెం టిడిపి గ్రామ అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు వేడంగి జనసేన అధ్యక్షుడు కొరకూటి హరి, వేడంగిపాలెం జనసేన అధ్యక్షుడు లంక లపల్లి రవీంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ వీర గొమ్ముల వెంకట కృష్ణ, వైసీపీ నాయకులు కలిదిండి గణపతిరాజు, తదితర అఖిలపక్ష నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడంగి పాలెం ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటుకు సహకరించిన వేడంగి గ్రామ పెద్దలకు వాడింగపాలెం నాయకులు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉభయ గ్రామాల ప్రజలు గ్రామ గ్రామ సభకు హాజరై జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు.

# ప్రభుత్వ పాఠశాలలో కెరియర్ ఫెస్ట్.

## సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య.



**ముత్తుకూరు, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి)** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 18వ తేదీ వరకు కెరీర్ ఫెస్ట్ నిర్వహించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర కో-ఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య అన్నారు . బుధవారం ఆయన మండలంలోని జిల్లాలోని ముత్తుకూరు, బ్రహ్మ దేవి జడ్పీ ఉన్నత పాఠశాలలు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ను సందర్శించారు. జి సి డి వో వై శాంత కుమారి వై.శాంతకుమారి కెరీర్ ఫెస్ట్ నిర్వహణపై జిల్లా కెరీర్ , మెంటల్ హెల్త్ గురించి మాట్లాడారు. మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్, టెన్త్ క్లాస్ 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రత్యేక అధికారి స్వప్న , కళాశాల ప్రిన్సిపల్ సుజాత ముత్తుకూరు హై స్కూల్ హెడ్మాస్టర్ చల్లా శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి రాష్ట్ర కోఆర్డినేటర్ మాట్లాడారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో స్వీయ అవగాహన, నైపుణ్య అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళిక, సామర్థ్యాలను పెంపొందించడమే ఈ కార్య క్రమము యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఐదు బెస్ట్ మోడల్స్ సెలెక్ట్ చేసి డిసెంబర్ 20వ తేదీ జరగబోయే డిస్టిక్ లెవెల్ ప్రోగ్రా%శీ% కెరియర్ ఎక్స్పో/ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నరు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను బాధ్యతగా నిర్వహించాలి



**తాళ్లపూడి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సభ్యుల వివరాల సర్వేను తాళ్లపూడి మండలం లో ఉన్న ప్రతి కుటుంబంలోని సభ్యుల వివరాలను నమోదు చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో కే. వీరన్న మండల కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా తమ బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు. అంతేకాకుండా సెలవు మంజూరు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సచివాలయం నుండి బయటకు వెళ్ళేటప్పుడు ఖచ్చితంగా మూమెంట్ రిజిస్టర్ లో ఎంటర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు ఉన్నా

# ప్రజా దర్బార్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు:( డిసెంబర్ 17, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బారు) కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని,ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ...ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు 'ప్రజాదర్బారు'ల నిర్వహణ నిదర్శనమని తెలిపారు.ప్రతివారంలో ఒక రోజు క్రమం తప్పకుండా మండల కేంద్రాల్లో ప్రజాదర్బారు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే ప్రజల నుంచి స్వీకరించిన ఆర్జీలను పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం (పి.జి.ఆర్.ఎస్) ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసి జవాబుదారీతనంతో పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు.ఇబ్రహీంపట్నంలో రూ.55 కోట్లతో ఇంటింటికీ నీటికుళాయి పనులు త్వరలో ప్రారంభిస్తారన్నారు. దీనికి టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందని స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం గాజులపేట, ఈలప్రోలు, మైలవరం పూరగుట్ట ప్రాంతాల్లో కట్టిన కాలనీలలో ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో చారిత్రక తూర్పు సత్రానికి నూతన వెలుగు

## సుందరీకరణకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు






**బాపట్ల డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం స్థలం త్వరలోనే ఆధునిక హంగులతో నగరానికి ఆకర్షణీయ కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. తూర్పు సత్రం స్థలాన్ని బుధవారం పరిశీలించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యాచరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వందల ఎకరాల భూములను పేదల కోసం దానం చేసిన మహనీయుడు పేరం గరుడాచలం నాయుడు ఆశయాలకు అనుగుణంగా తూర్పు సత్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా స్థలంలో క్రమబద్ధమైన షాపుల నిర్మాణం, అత్యాధునిక సింథటిక్ వాకింగ్ ట్రాక్, సుందరమైన పార్కు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న కమిటీతో పాటు తూర్పు సత్రం పరిరక్షణ, నిర్వహణ కోసం మరో 9 మందితో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రూ.70 లక్షల వ్యయంతో కర్మకాండలు నిర్వహించేందుకు పురాణ కాలక్షేప మండపాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆక్రమణలకు అవకాశం లేకుండా, పూర్తిగా పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తూర్పు సత్రం చైర్మెన్ తులసీ కుమారి, జనసేన నాయకుడు విన్నకోట సురేష్, తూర్పు సత్రం సభ్యులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 75 టి.ఎం.సిల చేరువలో సోమశిల జలాశయం...

## -ఇన్ ఫ్లో :6015 క్యూసెక్కులు ..-ఔట్ ఫ్లో 4950 క్యూసెక్కులు



**అనంతసాగరం డిసెంబర్ 17,ప్రజా జ్యోతి న్యూస్ :**సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం 6015 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.జలాశయం పూర్తి సామర్థ్యం 77.998టి.ఎం.సి లు కాగా ప్రస్తుతం జలాశయంలో 74.908 టి.ఎం.సి ల నీరు నిల్వ ఉంది.జలాశయం నుంచి ఉత్తర కాలువకు 100 క్యూసెక్కుల నీరు,దక్షిణ కాలువకు 2200 క్యూసెక్కుల నీరు, పవర టన్నెల్ కు 2600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు జలాశయ అధికారులు తెలిపారు..

# కడపలో 'సంక్రాంతి కానుక'గా టిడ్కో ఇళ్ల విడుదలకు చర్యలు



**డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలోని 15వ డివిజన్ లక్ష్మీనగర్ ప్రాంతంలో ఉన్న టిడ్కో ఇళ్లను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా టిడ్కో ఇళ్లలోని మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, డ్రైనేజ్, విద్యుత్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు వెంటనే కల్పించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్లను విడుదల చేయనున్నట్లు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నేపథ్యంలో, కడప నియోజకవర్గంలో సిద్ధంగా ఉన్న టిడ్కో ఇళ్లను కూడా అదే సందర్భంలో లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు గృహ భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కడపలో టిడ్కో లబ్ధిదారులకు త్వరలోనే శుభవార్త అందుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## మైనర్ బాలికపై లైంగికదాడి కేసులో ముద్దాయికి 07 సంవత్సరాలు జైలు శిక్ష 50,000 జరిమాన విధించిన న్యాయస్థానం.



రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 17: నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ క్రైమ్ నెం. 98/2025 ఖండం 65(2) బీఎన్ఎస్ మరియు 5(ఎ) శిక్ష పోక్సో యాక్ట్ 2012 ప్రకారం ఫిర్యాది హేమేంద్ర ముద్దాయి అయినటువంటి గోవిందు (వయస్సు 53 సంవత్సరాలు), తండ్రి పేరు కోటేశ్వర రావు, ఆలమూరు గ్రామం, రుద్రవరం మండలం.

జైలు శిక్ష వివరాలు 7 సంవత్సరాల జైలు శిక్ష, 50,000 జరిమాన,మరియు ఒక లక్ష రూపాయలు విక్టిమ్ కంపెన్సేషన్ వేయడమైనది.

కేసు వివరాలు 25.04.2025 వ తేదీన సాయంత్రం నంద్యాల మండలం పరిధిలోని రైతునగరం సమీపంలోని సైజిత్ కాలనీ అవుట్‌ఫీల్డ్‌లో సుమారు 07 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై హేమేంద్ర అను వ్యక్తి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా,అదే రోజు అనగా తేదీ 25.04.2025 న నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి జి ధనమ్మ క్రైమ్ నెం 98/2025 యు /ఎస్ 65(2) బి ఎన్ ఎస్ మరియు సెక్షన్ 6 ఆర్ / డబ్ల్యు 5(ఎ) శిక్ష పోక్సో యాక్ట్ -2012 గా కేసు నమోదు చేయడమైనది.

సదరు కేసును నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం. జావళి అల్ఫోన్స్ ఐ పి ఎస్ దర్యాప్తు చేపట్టి పోక్సో కోర్టు కర్నూలు నందు చార్జ్ షీట్ దాఖలు చేయడమైనది.సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐ పి ఎస్ ,నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి అల్ఫోన్స్ ఐ పి ఎస్ పర్యవేక్షణలో నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ సంజీవరాయుడు సాక్ష్యాదారాలను కోర్టుకు సమర్పించగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోక్సో కోర్టు సి వి శ్రీనివాసులు వాదనలు వినిపించగా గౌరవ జిల్లా మరియు సెషన్స్ జడ్జి పోక్సో కోర్ట్ ఈ రాజేంద్రబాబు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 07 సంవత్సరాల జైలు శిక్ష మరియు 50,000/- రూపాయల జరిమాన, ఒక లక్ష రూపాయలు పరిహారం బాధిత మైనర్ బాలికకు ఇవ్వాలని తీర్పు ఇవ్వడమైనది.

## అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేలా డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఎస్ఐ టి రామకృష్ణ



తాళ్లపూడి, డిసెంబర్17,(ప్రజాజ్యోతి న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు రాత్రి సమయంలో అసాంఘిక శక్తులను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో మండలంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. తాళ్లపూడి పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి సేవించడం, పేకాట, చైన్ స్నాచింగ్, మహిళలను వేధించడం, జూదం తదితర నేరాల పై అంతేకాకుండా ట్రాఫిక్ పై కూడా ప్రతిరోజు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లపై, అలాగే గ్రామంలో ఎవరైనా ఎక్కువ రోజులు వేరే ప్రాంతానికి తరలి వెళ్లిన ఇళ్లపై కూడా డ్రోన్ కెమెరా లతో నిఘా వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా యువ ప్రెస్ మీటు తెలియజేశారు

## పులివెందులలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సమక్షంలో కండువా కప్పి ఆహ్వానం.



డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ : కడప జిల్లా పులివెందుల నియోజక వర్గంలోని వేంపల్లె మండలంలోని, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసీపీ కీలక నేత దేరంగుల చంద్రశేఖర్ సహా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొని, టీడీపీ పార్టీ కండువాలు కప్పి నూతనంగా చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజావ్యతిరేక విధానాలతో వైసీపీ పార్టీ నుంచి విసిగిపోయిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ బలం రోజురోజుకు పెరుగుతోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వాసం మరింత బలపడుతోందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తూ, పులివెందుల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏకీకృత కుటుంబ సర్వే శిక్షణా కార్యక్రమం - రెండవ రోజు



బాపట్ల డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : డిసెంబర్ 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఏకీకృత కుటుంబ సర్వే-2025కు సంబంధించి రెండవ రోజు శిక్షణా కార్యక్రమం బుధవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో బి. బాబురావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు సక్రమంగా అందాలంటే లబ్ధిదారుల ఖచ్చితమైన వివరాల సేకరణ అత్యంత అవసరమని అన్నారు. ఆ లక్ష్యంతోనే ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేసి ఈ సర్వేను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. బాపట్ల మండల జెడ్‌పిటిసి డిప్యూటీ ఎంపిడివో పల్లాటి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో జి. రామకృష్ణ, రిసోర్స్ పర్సన్లు పెద్దన్న, షరీఫ్ పాల్గొని సర్వే విధానం, సమాచార సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

## పి సి అండ్ పి ఎన్ డి టి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి

### - జిల్లా జాయింట్ కలెక్టర్




డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ జిల్లా లో పిసి అండ్ పి ఎన్ డి టి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరం నందు జిల్లా లో పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ ను సమర్థవంతంగా అమలు కు సంబంధించి డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ. జిల్లా లో అమలవుతున్న లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం అమలులో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా లో తక్కువ సెక్స్ రేషియో కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు ఏ అంశం పై పరిశీలించా లన్నారు. జిల్లాలోని 177 స్కానింగ్ సెంటర్స్ ను తరచూ ప్రోగ్రాం ఆఫీసర్స్ ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు.అనుమానిత స్కాన్ సెంటర్ల యందు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించాలన్నారు.పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ పైన అవగాహన పెంచాలని,పి సి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ పైన ఏఆర్టి మరియు సరోగసి చట్టం గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎస్.శాంతి,ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ ఓ డా. ఉమా మహేశ్వర కుమార్, డిసిహెచ్ఎస్ డా.హిమ దేవి,డి సి హెచ్ జి జి హెచ్ ఆర్.ఎమ్.ఓ.డా.లిల్లీ పుష్ప,అదనపు డీఎంహెచ్ఓ డా. రవి బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యాన సాగులో వై ఎస్ ఆర్ కడప జిల్లా ను అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.



డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ వ్యవసాయ,ఉద్యాన పంటల సాగులో వైయస్సార్ కడప జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానం లో నిలిచేలా సాగుబడి విస్తీర్ణం పెరుగుతోందని. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివరించారు. అమరావతి లో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం లో భాగంగా మొదటి రోజు బుధవారం జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరై జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో జిల్లా లోని రైతులు ఉద్యాన,వాణిజ్య పంటల పైన ఎక్కువ మొగ్గు చూపుతూ, ఉత్పత్తి కూడా గణనీయంగాపెంచుతున్నారన్నారు.వాణిజ్య పంటలైన అరటి,చీనీ,నిమ్మ, దానిమ్మ, పండ్ల తోటలతో పాటు ఉల్లి, పసుపు, పూల తోటలను విస్తారం గా సాగు చేస్తున్నారన్నారు. జిల్లాలో పండించిన చామంతి పువ్వులను అధికంగా బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేయడం వల్ల ఆశించిన మేర ఆదాయాన్ని జిల్లా రైతులుపొందుతున్నారన్నారు.వాణిజ్య పంటల విషయం లో ఇక్కడ రైతులు మార్కెటింగ్ పైన కొంత ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని, ఏ సీజన్ లో.. ఏయే పంటలకు ఎలాంటి డిమాండ్ ఉంటుందన్న విషయాన్ని దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.అందుకోసం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ట్రేడింగ్ పైన రైతులకు అవగాహన పెంపొందించే విధంగా చర్యలుచేపడుతున్నామన్నారు. భవిష్యత్తు లో వైయస్సార్ కడప జిల్లా ఉద్యాన పంటలకు ప్రసిద్ధిగాంచేలా,ఉద్యాన హబ్ గా జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు.

## అన్నవరంలో ముత్తూట్ మినీ ఫైనాన్సర్ బ్రాంచ్ ను ప్రారంభించిన ఎస్సై హరిబాబు



కాకినాడ జిల్లా డిసెంబర్ 17( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ): కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం పాత బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన నూతన ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ బ్రాంచ్ ను అన్నవరం ఎస్సై హరిబాబు ముందుగా రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ పేదలకు తక్కువ వడ్డీకి గోల్డ్ పై రుణాలు మంజూరు చేసే సంస్థలు అందుబాటులోకి ఉండటం మంచి విషయం అన్నారు. రుణ సంస్థలు పేద ప్రజలను అధిక వడ్డీల ఆ పేరుతో వేధించరాదని, న్యాయబద్ధమైన విధానమును పాటించాలన్నారు. ఈ సందర్భంగా ముత్తూట్ మినీ ఫైనాన్సర్ స్టేట్ హెడ్ కన్నబాబు మాట్లాడుతూ అన్నవరంలో నూతనంగా ప్రారంభించిన బ్రాంచితో పాటు దేశవ్యాప్తంగా 984 ముత్తూట్ ఫైనాన్సియర్స్ బ్రాంచీలు ఉన్నాయన్నారు. తమ బ్రాంచ్ ద్వారా చిన్న తరహా వ్యాపారవేత్తల కోసం అతి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వీటితోపాటు ఆరోగ్య భీమా, మోటార్ ఇన్సూరెన్స్,పాన్ కార్డు అంతర్జాతీయ, దేశీయ నగదు బదిలీ తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ నిరంజన్, రీజనల్ మేనేజర్ వెంకట్రావు, అడ్మిన్ డిపార్ట్మెంట్ వారు మరియు మార్కెటింగ్ మేనేజర్ వంశీ, స్థానిక బ్రాంచ్ మేనేజర్ యనమల రమేష్, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నేమాల శ్రీనివాసరావు, బద్ది బుజ్జి, జాన్ ప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం గ్రామం లో మురళిరాజు గారు పర్యటన



జువ్వల జగ్గయ్యమ్మ గారి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు

కాకినాడ జిల్లా డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) : ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ తల్లి జగ్గయ్యమ్మ ఇటీవల కాలంలో మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి జగ్గయ్యమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరావు ,జువ్వల దొరబాబు ,దెందుకూరి హరిరాజు ,జువ్వల దొరబాబు ,తూపాటి బాబ్జి ,సిద్ధ అప్పలరాజు ,గళ్ళ నాగరాజు ,ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ నియామకం

### హర్షం వ్యక్తం చేసిన కీర్తి వెంకట సుభాష్



కాకినాడ జిల్లా డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) : కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ ను పార్టీ అధిష్ఠానం రెండోసారి నియమించడంతో ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట సుభాష్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన జ్యోతుల నవీన్ రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుండి వచ్చినా సరే తన రాజకీయ ప్రస్థానాన్ని ఇబ్రిపాక సర్పంచిగా ప్రారంభించి జగ్గంపేట జెడ్పీటీసీ సభ్యుడిగా,జిల్లా పరిషత్ చైర్మన్ గా,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా పనిచేసి తెలుగుదేశం పార్టీకి కాకినాడ జిల్లాలో పూర్వ వైభవం తెచ్చిన నాయకుడు నవీన్ అని కొనియాడారు.చిన్న కార్యకర్త నుంచి మొదలుకొని నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు జిల్లాలో అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా జ్యోతుల నవీన్ పేరు తెచ్చుకున్నారని,ఆయన సేవలను గుర్తించి మళ్లీ అధిష్ఠానం ఆయనకు రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి,సహకరించిన జిల్లా నేతలతో పాటు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సుభాష్ అన్నారు.మళ్లీ నూతన జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీస్ అధికారులను సన్మానించిన గొంతిన సురేష్ సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతంలకు కృతజ్ఞతాభినందన




కాకినాడ జిల్లా డిసెంబర్ 17( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ): ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సురేష్ జ్యువలరీలో సెప్టెంబర్ 23 అర్ధరాత్రి జరిగిన చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి,సుమారు రూ.15 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు.ఈ సందర్భంగా సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మరియు సిబ్బందిని షాపు యజమాని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియచేశారు.ప్రత్తిపాడులోని సురేష్ జ్యువలరీలో సెప్టెంబర్ 23 అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.ఘటనపై ఫిర్యాదు అందుకున్న వెంటనే సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌లు,సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి,చోరీకి గురైన సుమారు రూ.15 లక్షల విలువైన వెండి ఆభరణాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల అప్రమత్తత, అంకితభావం వల్ల తనకు జరిగిన నష్టం తప్పిందని షాపు యజమాని గొంతిన సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, ఇలాంటి ఘటనలు పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతాయని వారు పేర్కొన్నారు.

## జీలుగుమిల్లిలో వాహన తనిఖీలు



డిసెంబర్..17(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) : జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై వి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్సై తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.వాహనానికి సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్సై క్రాంతి కుమార్ పేర్కొన్నారు.

# ఘనంగా పాస్టర్స్ సెమీ క్రిస్మస్ వేడుకలు.




**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్: 18 ( ప్రజా జ్యోతి ) :** ఈరోజు కళ్యాణ్ దుర్గం లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా యేసు ప్రభువు జననం లోకానికి వెలుగులు నింపేను. కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, జిల్లా గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కడప ప్రకాష్, తాడిపత్రి పాల్ కిరణ్.కళ్యాణదుర్గం పట్టణము నందు సీ అండ్ జిఎం చర్చ్ లో గొప్ప ఉజ్జీవముతో సెమి క్రిస్మస్ వేడుకలు జరిగినాయి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత

కళ్యాణదుర్గం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. యేసుక్రీస్తు పరిశుద్ధ జననము వలన లోకములో శాంతి సంతోషము కల్గిందని, దేవుని పరిచర్య చేస్తున్న సేవకులు కుటుంబము కలిసి ప్రార్ధన లో, సువార్త ప్రకటించుటలో దేవుని ప్రేమను తెలుపుటలో ఇంకను బాధ్యత కల్గి దేవుని సేవ లో సాగాలని తాడిపత్రి పాస్టర్లు పెలోషిప్ అధ్యక్షులు వర్తమానికులు పాల్ కిరణ్ తెలిపారు, దేవుని రాజ్య విస్తరణలో అనేకులు ఇంకను బహు ప్రయాస పడి, పట్టుదల కలిగియుండి బలముగా కొనసాగాలని కడప రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రకాష్ వివరించారు. దేవుని పరిచర్య లో ఐక్యంగా దేవుని ప్రేమను పంచాలని బళ్లారి మంచి సమరయుడు వ్యవస్తాపకులు చల్లా గాలి ప్రభాకర్ రావు తెలిపారు. కళ్యాణదుర్గం మార్కెట్ చైర్మన్ లక్ష్మీ దేవి మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు గొప్ప మనసుతో మంచి కార్యములు చేశాడని ముందస్తుగ క్రైస్తవ సమాజమునకు క్రిస్మస్ శుబాకా%శీ%క్షలు తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్ చల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ, దేవుడు ఇలాంటి మంచి కార్య క్రమములు చేయడం శుభ పరిణామము అని రానున్న క్రిస్మస్ పండుగను భక్తి భావంతో జరుపుకోవాలని, ఈ సందర్భముగ దేవుని దయలో తాడిపత్రి పాస్టర్లు పెలోషిప్ అధ్యక్షులు కిరణ్ సొంత నిధులతో 15 కుటుంబములు పాస్టర్లు ప్యామీలలకు బియ్యం ప్యాకెట్లు, 40 మంది పాస్టర్లు కు, నూతన వస్త్రములు, మరియు ఐదు మంది స్త్రీలకు చీరలను ఈ క్రిస్మస్ గిఫ్ట్ ను అథితులు చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది. అని తెలియజేశారు, ప్రత్యేక ప్రార్థనలు సి మిషన్ చర్చ్ వై ఎస్ ప్రెసిడెంట్ డి, ఐజయ్య, సంఘ కాపరి డి.ఎన్ పాల్, బిషప్ జాన్సన్ బాబు, పాస్టర్ బసవరాజు, అనంతపురం జిల్లా పాస్టర్స్ కమిటీ దైవజనులు మనసే జాషువా జహంగర్, ఉజ్జీవ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం వచ్చిన వారందరూ కూడా ఎంత సంతోషముతో దేవుని ఘనపరిచారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం తాలూకా మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి భర్త రమేష్ సీ అండ్ ఐజీ చర్చ్ అధ్యక్షులు చల్లా రాజా శేఖర్ చౌదరి, ఉపాధ్యక్షులు బంగ్లా ప్రసాద్,సెక్రటరీ రోజ్లీ రాజేష్, అర్థర్ బాబు, కడప శ్యాం ప్రసాద ,కంబదూరు పాస్టర్ జేమ్స్ పాస్టర్లు సల్మాన్ రాజు విల్సన్ విజయమ్మ, అబ్రాహాము జయన్న, జోసెఫ్ గవిజయకుమార్, జాన్ పాల్ మారేష్, యెషయా, అజర్య, ఓబద్య, అనేకమంది పాస్టర్లు సువార్తికులు స్వరూప్, మల్లిపాల్, రఘు, క్రీస్తు కిరణాలు సువార్త బృందం ఆశీర్వదము టీచర్ శాంతి భాస్కర్ , చల్లా సెలీన చౌదరి , ప్రిస్కిల్ల, అరుణ కుమారి, ఆనంద్ మూర్తి, అనేకులు పాల్గొని దేవుని స్తుతించడం జరిగింది.

# వైసీపీ నుండి టీడీపీలో చేరిన సీనియర్ నాయకుడు..దురదకుంట దొణస్వామి.

ఫలిస్తున్న అమిలినేని వ్యూహాలు.
అభివృద్ధి చూసి టీడీపీ లోకి చేరారు....ఎమ్మెల్యే అమిలినేని.
స్వంత పార్టీ నాయకుల పొలాల్లో నెమలి మాంసం పెట్టి కేసులు పెట్టించే ఘనత వైసీపీ పార్టీది.ఎమ్మెల్యే సురేంద్ర.
ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న వైసీపీ నాయకుడు కురుబ దొణస్వామి,వేపలపర్తి ఎంపీటీసీ నాగభూషణ.
వైసీపీ ప్రభుత్వంలోనే విచ్చలవిడిగా బెల్ట్ షాపులు,కర్ణాటక మద్యం.
పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించాలి.






**కళ్యాణదుర్గం : డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** కళ్యాణదుర్గం పట్టణంలో వైసీపీ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది.బీసీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడితో పాటు వైసీపీ ఎంపీటీసీ,మరో ముగ్గురు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంటే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిలో తాము కూడా భాగస్వాములు అవ్వాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీలోకి బీసీ నాయకుడు, కురుబ దొణస్వామి,వేపలపర్తి ఎంపీటీసీ నాగభూషణ,కనకూరు రవి, పోలేపల్లి వడ్డే తిమ్మప్ప,పొబ్బర్లపల్లి ఆనంద్ లు పెద్ద ఎత్తున అనుచరులు,నాయకులతో కలిసి బైక్ ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి చేతుల మీదుగా ప్రజా వేదికలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా దొణస్వామి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ మరియు వైసీపీ పార్టీలో పనిచేసిన తమకు నేడు పార్టీలో సరైన గౌరవం ఇవ్వకపోవడం,ఇంచార్జ్ పక్కన మాటలు చెప్పే వారికి పదవులు ఇవ్వడం మమ్మల్ని గుర్తించకపోవడం వల్ల.కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేస్తున్న అభివృద్ధి,సమాన్య ప్రజల పట్ల చూపిస్తున్న సానుకూల వైఖరిని చూసి తెలుగు దేశం పార్టీలోకి చేరామని,తమ శక్తివంచనతో పార్టీ బలోపేతానికి నాయకులతో కలసి పనిచేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలోనే విచ్చలవిడిగా నాశిరకం మద్యం సరఫరా చేసి ఎంతో మంది రోడ్డున పడేలా చేశారని,అలాగే నాశిరకం మద్యం కారణంగా కర్ణాటక మద్యం గ్రామాల్లో బెల్టు షాపుల రూపంలో విచ్చలవిడిగా అమ్మించిన ఘనత వైసీపీ నాయకులదేనని,ఆ మద్యాన్ని కూడా ఉపయోగించి ఎంతో మంది మీద కక్ష్య సాధింపు చేశారని,ఇక స్వంత డిస్టిలరీస్ ద్వారా మధ్యాన్ని దుకాణాలకు సరఫరా చేసి అందులో కూడా ఎక్కడా కూడా ఆన్లైన్ పేమెంట్ అనేది లేకుండా కేవలం నగదు రూపంలో వసూలు చేసి అటువంటి సోమ్మంతా జగన్ తన ప్యాలెస్ కు తరలించాడన్నారు.స్వంత పార్టీ నాయకుడు అని కూడా చూడకుండా ఒక రైతు అయిన దొణస్వామి పొలంలో నెమలి మాంసం పెట్టించి కేసులు పెట్టి జైల్లో పెట్టించి అతడిని వారి కుటుంబ సభ్యులను హింసించిన ఘనత అప్పటి మంత్రిది,కళ్యాణదుర్గంలో అన్ని కులాలకు ప్రధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగానే కనకదాస సర్కిల్,వాల్మీకి సర్కిల్ రాబోయే రోజుల్లో అంబెడ్కర్ సర్కిల్,ఎన్టీఆర్ సర్కిల్ ,బలిజ కల్యాణమంటపం,శ్రీకృష్ణ భవనం,మిగిలిన కులాల వారికి కూడా పదవి కాలం పూర్తయ్యే లోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.పార్టీలోకి చేరిన నాయకులకు కూడా సమాన ప్రాధాన్యత ఉంటుందని,అందరి నాయకులతో కలసి పార్టీ బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్,మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,సీనియర్ నాయకులు,వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు,దురదకుంట గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కడప నగరంలోని పబ్లిక్ టాయిలెట్ల పరిశీలన - కమిషనర్ మనోజ్ రెడ్డి



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 17 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న మధ్యాహ్నం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను ఇంజ నీరింగ్, సానిటేషన్ అధికారులతో కలిసి పరిశీలిం చారు.ఈ సందర్భంగా మహావీర్ సర్కిల్, మునిసిపల్ గ్రౌండ్, సంజన్న సర్కిల్, దేవుని కడప, మసపేట సర్కిల్, మద్రాస్ రోడ్, ఓల్డ్ కలెక్టర్ , సెవెన్ రోడ్స్, ఓల్డ్ బస్ స్టాండ్, అక్కాయపల్లి రోడ్, ఐటీఐ సర్కిల్ మరియు డీఎంహెచ్ఓ కార్యాలయం సమీపంలోని పబ్లిక్ టాయిలెట్లను కమిషనర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.పర్యటనలో భాగంగా పాడైపోయిన లేదా మరమ్మత్తులు అవసరమైన పరికరాలను వెంటనే తొలగించి, వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. అలాగే పబ్లిక్ టాయిలెట్ల పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా సానిటేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మణి గోపాల్ రెడ్డి , ఏఈ ప్రతాప్ రెడ్డి , ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవీంద్రనాథ్ , తదితర సానిటేషన్ మరియు ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తెలుగుదేశంపార్లమెంటుఇంచార్జ్ సుగవాసి ప్రసాద్ బాబుని కలిసిననందలూరు ఎన్డీఏ మండల నాయకులుకొట్టే శ్రీహరి,ఉప్పుశెట్టి రెడ్డేయ్య



**నందలూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో దివంగత నేత సుగవాసి పాలకొండ్రాయుడు గారి కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ గా నియమితులైన సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు కొట్టే శ్రీహరి ,ఉప్పుశెట్టి రెడ్డేయ్య సుగవాసి ప్రసాద్ బాబు గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు గుగ్గిళ్ళ వెంకటేశ్,పగడాల శివ,కొట్టే రాఘవ,నేతి వెంకటేశ్,కొట్టే హరి,మదన్ పాల్గొన్నారు

## కడప ప్రజల కల సాకారం దిశగా ముందడుగు.

### లా కాలేజ్ బ్రిడ్జ్, షామీరియా బ్రిడ్జ్ పనులను పరిశీలించిన శ్రీనివాసరెడ్డి, మాధవి రెడ్డి



**డిసెంబర్ 17 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లా కాలేజ్ బ్రిడ్జ్ మరియు షామీరియా బ్రిడ్జ్ అభివృద్ధి పనులను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు %ఁ% కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ %ఁ% కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల హామీగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, గతంలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ బ్రిడ్జ్ ల పనులు ప్రస్తుతం ప్రారంభమై పురోగమిస్తున్న నేపథ్యంలో, పనుల నాణ్యత, భద్రతా ప్రమాణాలు, పూర్తి గడువు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సవివరంగా చర్చించారు. కడప నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ఈ బ్రిడ్జ్‌లు ప్రజల దైనందిన జీవనానికి ఎంతో కీలకమని పేర్కొంటూ, ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. సంవత్సరాలుగా మాటలకే పరిమితమైన అభివృద్ధి పనులను ఇప్పుడు కార్యరూపంలోకి తీసుకువచ్చి, కడప ప్రజల కలను నెరవేర్చడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, మాధవి తెలిపారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం ఆయనను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆమదా లవలస నియోజకవర్గం రాజకీయ పరిస్థితుల గురించి జగన్మో హన్ రెడ్డికి ఆయన వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించారు . గ్రామ స్తాయి నుండి క్షేత్రస్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,ప్రతీ ఒక్కరినీ కలుపుకుంటూ సమన్వయంతో పనిచేయాలన్నారు.

## ముత్తకూరులో గ్రామ సభకు ఏర్పాట్లు పూర్తి

### గ్రామాభివృద్ధిపై చర్చకు వేదికగా డిసెంబర్ 18న గ్రామ సభ



**గుడిబండ, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) :** గుడిబండ:మండల పరిధిలోని ముత్తకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో డిసెంబర్ 18న (గురువారం) ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అమరేష్, సర్పంచ్ జగదాంబ కృష్ణప్ప తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు గ్రామ సభను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థుల సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు వినిపించే వేదికగా ఈ గ్రామ సభను వినియోగించుకోవాలని వారు కోరారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.

## మారథాన్‌లో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ




**గుంటూరు డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** మారథాన్ పోటీల్లో గుంటూరు జిల్లా పోలీస్ సిబ్బంది ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ పేర్కొన్నారు. పోలీసు విధులతో పాటు శారీరక దృఢత్వాన్ని చాటుతూ క్రీడారంగంలోనూ రాణించడం గర్వకారణమన్నారు. విశాఖపట్నంలో గత నెల నిర్వహించిన 'సంధ్య మెరైన్స్ వైజాగ్ మారథాన్%–%2025'లో నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న కె. రాజశేఖర్ బాబు 21 కిలోమీటర్ల పరుగు పందెన్ని 2 గంటల 15 నిమిషాల్లో పూర్తి చేసి పతకం సాధించగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న జి. కృష్ణ కిషోర్ 32 కిలోమీటర్ల పరుగు పందెన్ని 3 గంటల 28 నిమిషాల్లో పూర్తి చేసి మెడల్ సాధించారు. దాదాపు 10 వేల మంది పాల్గొన్న ఈ మారథాన్‌లో జిల్లా పోలీసుల విజయాలు ప్రత్యేకంగా నిలిచాయి. అదేవిధంగా అక్టోబర్ 2న విజయవాడలో నిర్వహించిన 'స్వచ్ఛథాన్%–%2025' హాఫ్ మారథాన్‌లో కూడా ఇరువురు 21 కిలోమీటర్ల పరుగు పందెన్ని రెండు గంటల్లో పూర్తి చేసి పతకాలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసిన సమయంలో జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పోలీస్ కొలువు సాధించిన అక్కాచెల్లెళ్లను అభినందించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు:( డిసెంబర్ 17, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మహిళా కానిస్టేబుల్స్ గా ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్లను బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. జి.కొండూరు మండలంలోని వెల్లటూరు శివారు భీమవరప్పాడు గ్రామానికి చెందిన వంగూరు చిట్టిబాబు భవానిపురం పోలీస్ స్టేషన్ లో గత 35 ఏళ్లుగా హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఇరువురు కుమార్తెలు రత్నశ్రీ, జయశ్రీలు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన కానిస్టేబుల్స్ ఉద్యోగాలకు అర్హత సాధించి నియామక పత్రాలు పొందారు. వీరు బుధవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును ఇబ్రహీంపట్నంలో ప్రత్యేకంగా కలిశారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. వారు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. వారికి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన



**దువ్వూరు,డిసెంబరు 17 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను మండల విద్యాశాఖాధికారి రమణయ్య ప్రదర్శించారు.ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరి శోధన దృక్పధాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అలాగే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకానంద పబ్లిక్ స్కూల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం.

## కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ కె.సంగప్ప.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గం స్థానిక శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాం డెంట్ కె.సంగప్ప క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె.సంగప్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో సమయ పాలన,క్రమశిక్షణ,బాధ్యతాభావం పెంపొందించడంలో క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.విద్యతో పాటు విలువల ఆధారిత విద్య అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి. విశ్వనాథ్,కరెస్పాండెంట్ సునీత సంగప్ప, అకడమిక్ డైరెక్టర్ కె.నరసింహాచారి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.తిప్పేస్వామి,ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం సందర్భంగా రూపొందించిన ఈ క్యాలెండర్‌లో పాఠశాల కార్యక్రమాలు,పరీక్షల షెడ్యూల్ మరియు ముఖ్య దినాలను పొందుపరిచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించిందని వివరించారు.

# ప్రిన్సిపాల్ వేధింపులే ఆత్మహత్యాయత్నానికి కారణం

## – బాధిత విద్యార్థిని వెల్లడి – రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ శైలజ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం లోలుగు కేజీబీవి ప్రిన్సిపాల్ వేధిం పులు కారణంగానే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని బాధితురాలు వెల్లడించిందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ శైలజ తెలిపారు. మండలంలోని లో లు గు కాలనీలో నివాసం ఉంటున్న కేజీబీవి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని బుధవారం కమీషన్ చైర్ పర్సన్ కలిశారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ పాఠశాలలో ప్రిన్సిపాల్ తనను కులం పేరుతో దూషించడం తో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని తెలిపిందన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో తనపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో ప్రమాదవశాత్తు పడిపోయాయనని పోలీసులకు స్టేట్మెంట్ ఇవ్వడం జరిగిందని విద్యార్థిని తెలియజేసిందన్నారు. అంతేకాకుండా తనకు అన్ని విధాల సహకరిస్తానని చెప్పి తనను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారని విద్యార్థిని పేర్కొన్నదన్నారు. ఈ విషయంలో విద్యార్థినికి సంబంధించి మెయిల్స్ విధిగా రావడంతో విచారణ చేపట్టేందుకు వచ్చామని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపడుతున్నారని విచారణ ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. సింగిల్ పేరెంట్ గా ఉన్న విద్యార్థినిగాయపడి మూడు నెలలుగా మంచానికే పరిమితమైందని తనకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తనకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విద్యార్థిని కుటుంబ సభ్యులు కమీషన్ చైర్ పర్సన్ ను వేడుకున్నారు. ఈమెతో పాటు బాలల సంరక్షణ అధికారి రమణ , ఆమదాలవలస సీడీపీఓ సత్య శ్రీ , సూపర్ వైజర్ సుజాత , ఎస్. ఐ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన చెన్నుబోయిన చిట్టిబాబుకి శుభాకాంక్షలు తెలుపుతూ..!!

## మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు...!

## కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని)...!!




**జి.కొండూరు:( డిసెంబర్ 17, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు అలాగే కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని) బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ల ఆశీస్సులతో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానే తెలియజేస్తూ...చెన్నుబోయిన చిట్టిబాబు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని, కేడర్‌లో కొత్త ఉత్సాహం నిండుతుందని, ప్రజాసేవలో మరింత చురుకైన పాత్ర పోషిస్తూ ఎన్టీఆర్ జిల్లాలో తెలుగుదేశం పార్టీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని,మీరు ప్రధాన కార్యదర్శి గా నియమితులు అవ్వడం శుభ పరిణామం అని తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు (నాని) తెలిపారు.

# పోలవరం నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులకు భారీగా నిధులు

## .పోలవరం నియోజవర్గం ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.



**డిసెంబర్..17(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలవరం నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో ఉన్న 75 ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం, ఆరోగ్య శాఖల ద్వారా సుమారు రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడంపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జీలుగుమిల్లిలోని జీఆర్‌కే జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి ఈ నిధులు ఉపయోగపడతాయని తెలిపారు.ఆరోగ్య రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక వైసీపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేయడం తగదని విమర్శించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు బుచ్చిరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, చిర్రి శ్రీనివాస్, కోనా కుమార్, పద్దం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలోని సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల.



**డిసెంబర్ 17 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** తమిళనాడు నుండి మా నెల్లూరు జిల్లాలోని సముద్ర జలాల్లోనికి అక్రమంగా బోట్లు వస్తున్నాయి. దీనివల్ల మా జిల్లా మత్స్యకారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. అక్రమంగా మిళనాడు బోట్లు రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్నవించారు.అమరావతిలోని సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మొదటి రోజు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తమిళనాడు నుంచి చేపల వేట పడవలు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి అక్రమంగా ప్రవేశించడం, గృహ నిర్మాణ పథకం %-% ఆప్షన్%-%3కు సంబంధించి విజిలెన్స్ విచారణ ఆదేశాలు %-% ఏదైనా పరిష్కారం కనుగొని పనులు ప్రారంభించేందుకు అనుమతి ంచాలని, జువ్వలదిన్నె హార్బర్‌ను కార్యాచరణలోకి తీసుకురావడం.రాబోయే ఖరీఫ్ సీజన్‌కు నెల్లూరు జిల్లాకు వరి కొనుగోలు లక్ష్యం నిర్ణయం..తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తమిళనాడు లోని పాండిచ్చేరి, కారేకల్..నుండి అక్రమంగా మా నెల్లూరు సముద్ర తీర ప్రాంతంలోకి ముందుగా రెండు బోట్స్ రావడంతో ..వాటిని పట్టుకుని సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. కొంతకాలం తర్వాత మరో రెండు బోట్లు రావడంతో వాటిని కూడా పట్టు కుని కేసులు నమోదు చేసాం. కానీ ఇలా తరచుగా రావడం మా మత్సకారులకు ఇబ్బంది , నష్టం జరుగుతుందని.. ఆ బోట్స్ రాకుండా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేశారు.పీ ఎం ఈ వై 1.0 క్రింద 28,000 వేలు ఇల్లు మంజూరు అయ్యా యి. వీటిలో 6 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకోగా, 7 వేల ఇల్లు స్లాబ్ పూర్తిచెసుకున్నాయ న్నా రు. మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ ఇళ్ల నిర్మాణాలను ఆప్షన్ -3 ఏజెన్సీస్ ద్వారా పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో 1.50 లక్షల వరి ధాన్యం సేకరణ చేయాలని అంచనాలు/ టార్గెట్ ఇచ్చింది. అయితే మిగిలిన జిల్లాలోతో మా నెల్లూరు జిల్లాను పోల్చుకుంటే ఇక్కడ ఎర్లీ రబీ, లేట్ ఖరీఫ్ ( అక్టోబర్ 1- మార్చి 31 వరకు ) ఉంటుంది. అందులోను ఖరీఫ్ లో ఇప్పటికే అక్టోబర్ మాసంలో 10, 214 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. మిగిలినది లేట్ ఖరీఫ్ లో కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- మత్తు పదార్థాల వినియోగతంతో భవిష్యత్ అంధకారం
- ప్రతీ పౌరుడు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలి
- గ్రామ స్తాయి నుండి పట్టణ స్థాయి వరకు మత్తు వ్యతిరేక ఉద్యమ విస్తరించాలి
- అభ్యుదయం సైకిల్ యాత్ర గొప్ప సామాజిక యాత్ర
- ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్
- డ్రగ్స్ కి వ్యతిరేకంగా ఆముదాలవలసలో అభ్యుదయం సైకిల్ యాత్ర




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:**మత్తు రహిత సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు.మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన “అభ్యుదయం సైకిల్ యాత్ర” గొప్ప సామాజిక ఉద్యమమని ఆయన అభివర్ణి ంచారు.ఆమదాలవలస నియోజకవర్గంలోని ఆమదాలవలస పట్టణంలో ఈ రోజు నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడ మే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబం, సమాజం భవిష్యత్తునూ నాశనం చేస్తాయని హెచ్చరించారు.ప్రతి పౌరుడు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మత్తు వ్యతిరేక ఉద్యమం విస్తరించాలని అన్నారు.మత్తు రహిత సమాజ సాధనకు ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వివేకానంద , జిల్లా తేదేపా అధ్యక్షుడు మొదలవలస రమేష్ , డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ , మార్కెఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ ,ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ యాత్రను విజయవంతం చేశారు.

# కొండ పర్వ ట్రైబల్ స్కూల్ విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం తీసుకొచ్చిన నాగేశ్వరరెడ్డి




**విస్సన్నపేట / కొండ పర్వ:జి.కొండూరు:( డిసెంబర్ 17, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**విద్యే సమాజ మార్పుకు బలమైన ఆయుధమనే దృఢమైన నమ్మకంతో, ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్సన్నపేట మండలం కొండ పర్వలోని ట్రైబల్ సంక్షేమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, బొమ్మిన కోటేశ్వరరావు లు హాజరై, గిరిజన విద్యార్థుల్లో చదువుపై నమ్మకం, భవిష్యత్తుపై ఆశ పెంపొందించారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా లోపాలు, వనరుల కొరతను గుర్తించిన ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్, కీలకమైన పదవ తరగతి దశలో విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఫౌండేషన్ కార్యకలాపాల్లో భాగంగా విద్యను ప్రధాన అజెండాగా తీసుకొని, సమాజంలోని వెనుకబడిన వర్గాల పిల్లలకు నిరంతరంగా చేయూతనిస్తున్నట్టు నాగేశ్వరరెడ్డి తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “పదవ తంగతి మీ జీవితానికి బేస్. ఇక్కడ మీరు చూపించే క్రమశిక్షణే రేపటి విజయానికి పునాది. చదువుతోనే స్థిరత్వం, గౌరవం, గుర్తింపు సాధ్యమవుతాయి” అని అన్నారు. భయాన్ని దూరం పెట్టి, లక్ష్యాన్ని ముందుంచుకుని చదవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి, పరీక్షలకు మెరుగైన సన్నద్ధత కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఫౌండేషన్‌కు ఉన్న దీర్ఘకాలిక బాధ్యతకు నిదర్శనమని నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ సేవాభిలాషి బొమ్మన కోటేశ్వరావు గారు పాల్గొని, ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ చేపడుతున్న విద్యా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో మార్పుకు దోహదపడుతున్నాయని ప్రశంసించారు. అలాగే యుటీ య ఫ్ నాయకులు బి. సూర్యనారాయణ, చంటిబాబు, ప్రకాష్ గారు పాల్గొని, ఫౌండేషన్ సేవలు రాజకీయాలకు అతీతంగా సమాజానికి ఉపయోగపడుతున్నాయని అభినందిం చారు .నా యకులు, సేవాసంస్థలు నేరుగా పాఠశాలలకు వచ్చి విద్యార్థులతో మమేకమవడం వల్ల పిల్లల్లో అపూర్వమైన ఉత్సాహం కనిపించిందని. ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో చదువుకు కొత్త దిశను చూపిస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.విద్యను కేంద్రంగా చేసుకుని సమాజాన్ని ముందుకు నడిపించాలన్న లక్ష్యంతో ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ సాగిస్తున్న సేవా కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# రాయదుర్గం యు.పి.ఎస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత.జిల్లా ఎస్పీ పి.జగదీష్.




**రాయదుర్గం : డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి).రిపోర్టర్స్ మంజునాథ్,శివ. :**నేడు రాయదుర్గం యు.పి.ఎస్ పోలీస్ స్టేషన్ ను యానువల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ వారు తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమంలోనే స్టేషన్ లో ఉన్న రికార్డులు,కేసుల పురోగతి,బీట్ వ్యవస్థ,సిబ్బంది పనితీరు,ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు.పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని,శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచనలు అందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు .పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇదే సందర్భంలో రాయదుర్గం మర్చెంట్స్ అసోసియేషన్ వారు శాంతి భద్రతల పరిరక్షణ కొరకై తోడ్పడేలా 15 సోలార్ సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ కు అందజేయడం జరిగింది.ప్రజా సహకారంతో పోలీసు వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.రాయదుర్గం అర్బన్ మరియు రూరల్ పరిధిలో పని చేస్తున్న గ్రామ మహిళా పోలీసులతో సమావేశమయ్యారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు.మహిళలు,చిన్నారులు,వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఆపద వేళల్లో బాగా ఉపయోగపడే శక్తి యాప్ పై అవగాహన చేయాలన్నారు.సైబర్ మోసాలు-తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గంజాయి అనర్థాలు,రోడ్డు ప్రమాదాల నియంత్రణ,డయల్ 100/112 సేవలు,బాల్య వివాహాలు వాటి వల్ల జరిగే నష్టాలు,తదితర అంశాలలో ప్రజలను చైతన్యం చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈకార్యక్రమాలలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు,ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్,సిఐ లు జయనాయక్,వెంకటరమ,ఎస్సై గురునాథరెడ్డి,నాగమధు,శ్రీరాం ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన యస్. రోషన్



**రాయచోటి డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** రాయచోటి రూరల్ సిఐగా నేడు యస్. రోషన్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న వరప్రసాద్ వీఆర్ కు బదిలికావడంతో, కమలాపురం సర్కిల్ సిఐగా పనిచేస్తున్న రోషన్ రాయచోటి రూరల్ సర్కిల్ సిఐగా బుధవారం బాధ్యతలు బాధ్యతలు చేపట్టారు ..

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com